జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ ఆదివారం 22 ఫిబ్రవరి 2026 సంపుటి : 01 సంచిక : 31 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# గత పాలకులు పరిశ్రమల్ని తరిమేశారు



- మేము వాటిని తిరిగి తెస్తున్నాం
- ఆంధ్రప్రదేశ్ కు ఉన్న నమ్మకాన్ని పోగొట్టారు
- వేంకటేశ్వరస్వామి ప్రతిష్టను దిగజార్చేలా కొందరు ప్రవర్తిస్తున్నారు
- వినుకొండ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**వినుకొండ**

గత పాలకులు రాష్ట్రం నుండి పరిశ్రమల్ని తరిమేస్తే మేము వాటిని తిరిగి తెస్తున్నాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. వినుకొండ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న నమ్మకాన్ని పోగొట్టారు అని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏపీ పునర్నిర్మాణం మొదలు పెట్టాం. రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వచ్చాం. టీచర్లు, పోలీసు కానిస్టేబుళ్ల ఉద్యోగాలు ఇచ్చాం. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండేలా వేగంగా పనులు చేశాం. కొత్త రోడ్లను కూడా నిర్మిస్తున్నాం. శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రతిష్టను దిగజార్చేలా కొందరు ప్రవర్తిస్తున్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు తిట్టే పార్టీ రాష్ట్రంలో ఉంది. ఆంబోతుల తరహాలో తయారై రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. గంజాయి రవాణా చేశారు. మదనపల్లెలో గంజాయి సేవించి మానవ మృగంగా ప్రవర్తించాడు. ఆడబిడ్డల జోలికి వస్తే అది వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించాను. చట్టం కఠినంగా వ్యవహరిస్తుంది. ఆ భయంతో ఆ మృగాడు ప్రాణాలు తీసుకున్నాడు. గత పాలకులు శ్రీవారి - మిగతా3లో



# ఏపీ లిక్కర్ స్కాం ఏ2 నిందితుడు వాసుదేవరెడ్డికి రిమాండ్

- కుంభకోణంలో వాసుదేవరెడ్డిదే కీలకపాత్ర అని తేల్చిన సిట్
- ఆన్‌లైన్ వ్యవస్థను మ్యాన్యువల్‌గా మార్చి స్కాంకు పాల్పడినట్లు నిర్ధారణ
- అధికారులను, సిబ్బందిని సిండికేట్‌గా నడిపించారని ఆరోపణ
- విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధింపు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో రెండో నిందితుడిగా (ఏ2) ఉన్న వాసుదేవరెడ్డిని అధికారులు ఈరోజు అరెస్ట్ చేశారు. అనంతరం విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి ఫిబ్రవరి 27 వరకు రిమాండ్ - మిగతా3లో



## నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే

- అక్రమ వలసదారులను ఓటరు జాబితా నుంచే కాదు దేశం నుంచి తొలగిస్తామన్న అమిత్ షా
- అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని రాహుల్ గాంధీ చెప్పారన్న అమిత్ షా
- కానీ కాంగ్రెస్‌కు వారే ఓటు బ్యాంకు కాబట్టి పంపించలేరని విమర్శ

## ముగిసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...
## న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

- ఏఐపై ప్రపంచ ఏకాభిప్రాయం
- సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' స్ఫూర్తితో డిక్లరేషన్ రూపకల్పన
- ఏడు కీలక స్తంభాల ఆధారంగా ఏఐపై అంతర్జాతీయ సహకారానికి పిలుపు
- ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఉపయోగించాలని తీర్మానం





## భారత్-బ్రెజిల్ కలిస్తే గ్లోబల్ సౌత్ మరింత బలోపేతం

- భారత్ పర్యటనలో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా
- రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం
- గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న లులాకు మోదీ కృతజ్ఞతలు

## మత్స్యకారులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా విడుదల

- 4.75 కోట్లు లబ్ధ
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద మరణించిన 95 మంది మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా సహాయం విడుదల చేసినట్లు వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2018 సంవత్సరం నుండి వివిధ దశలలో పెండింగ్‌లో ఉన్న ఈ కేసులను ప్రత్యేకంగా పరిశీలించి, మొత్తం రూ. 4.75 కోట్లు మంజూరు చేసి విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పెండింగ్ ఫైళ్లను వేగవంతంగా పరిష్కరించి, 95 మంది లబ్ధిదారులలో 90 మంది కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో ఎక్స్‌గ్రేషియా మొత్తాలు జమ చేయబడినట్లు వెల్లడించారు. మిగిలిన 5 మంది లబ్ధిదారుల ఖాతా వివరాల్లో ఉన్న సాంకేతిక సమస్యల కారణంగా జమ ప్రక్రియ పూర్తికాలేదని, వాటిని త్వరితగతిన పరిష్కరించి మొత్తాలను వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, బాధిత కుటుంబాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహాయం అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# రూ. 49 లక్షలు స్వాహా

- చిలక్కి చెప్పినట్లు చెప్పినా వినలేదు!
- పోలీసుల మాట వినకుండా సైబరాసురుల ఉచ్చులో పడిన స్టీల్ ప్లాంట్ విశ్రాంత ఉద్యోగి
- డిజిటల్ అరెస్టని భయపెట్టడంతో రూ.49 లక్షలు బదిలీ చేసిన విశ్రాంత ఉద్యోగి



**అమరావతి**

కళ్లముందు నిత్యం ఎన్నో మోసాలు, డిజిటల్ అరెస్టులు, వందల సంఖ్యలో సైబర్ నేరాల గురించిన వార్తలను ప్రతిరోజు చూస్తున్నాం. సైబర్ నేరస్థుల వలలో పడి కోట్లు పోగొట్టుకున్న అమాయకపు ప్రజలు ఎందరో ఉన్నారు. అప్రమత్తతపై ఎప్పటికప్పుడు అధికారులు హెచ్చరిస్తున్నా, సరే తగిన సూచనలను ఇస్తున్నా, అత్యాశతో బాధితులు ఈ నేర ఉచ్చులో పడుతున్నారు. ఇలాంటి ఘటనే విజయవాడలో చోటు చేసుకుంది. అసలు ఏం జరిగిందంటే? డిజిటల్ అరెస్టు అనే పదమే ఎక్కడా లేదు. ఆ పేరుతో - మిగతా3లో

# మారేది లేదంటున్న కొలికపూడి

**విజయవాడ :** కొలికపూడి తరచూ కాంట్రవర్సీకి కేరాఫ్ అవుతూ..పార్టీకి, క్యాడర్‌కు తలనొప్పిగా మారారన్న చర్చ జరుగుతోంది. వివాదాలే ఆయనను వెతుక్కుంటూ వస్తున్నాయో లేక ఆయనే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో తెలియదు కానీ..ఎమ్మెల్యే కొలికపూడి తీరు ఎప్పుడూ హాట్ టాపిక్ ఉంటోంది. పార్టీ తరపున బలమైన వాయిస్ వినిపించి..అధికారంలోకి వచ్చాక ఆయనే సమస్యగా మారారన్న టాక్ వినిపిస్తోంది. అధికార పార్టీలో ఉండి..స్వపక్షంలో విపక్షంలా సొంత ఎజెండాతో, తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎప్పుడూ ఏదో ఒక వివాదానికి తెరలేపుతూ తాను చిక్కుల్లో పడటమే కాదు..పార్టీని కూడా ఇరకాటంలో పడేస్తున్నారు.ఎంపీ కేశినేని చిన్నితో వివాదం..వాట్సప్ స్టేటస్‌లతో రచ్చరచ్చ చేశారు. టీడీపీ పెద్దలు పలుసార్లు ఆయనను పిలిచి మాట్లాడారు. అధిష్టానం సీరియస్ కావడంతో అప్పుడప్పుడు సైలెంట్ అవుతున్నారు. తనకేం తెలియదు..ఏ కాంట్రవర్సీతో ఏ సంబంధం లేదన్నట్లుగా బిహేవ్ చేస్తున్నారు. సడెన్‌గా మళ్లీ ఏదో ఒక వాట్సప్ పోస్ట్, స్టేటస్‌తో వార్తల్లో నిలుస్తున్నారు కొలికపూడి.పరోక్షంగా ప్రభుత్వ పనితీరును విమర్శిస్తున్నట్లు వాట్సప్ స్టేటస్ పెట్టిన ఎమ్మెల్యే కొలికపూడి అధిష్టానం నుంచి చీవాట్లు తిన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు పల్లె కన్నీరు పెడుతోంది అంటూ కొలికపూడి పెట్టిన పోస్టు కలకలం రేపింది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వ పాలనను విమర్శించేలా పోస్టులు పెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు ఎమ్మెల్యే.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు కొలికపూడిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మందలించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయమై సీఎం సీరియస్‌గా ఉన్నారని, ఇకపైనా ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా గుర్తించడం కూడా మానేస్తామంటూ తేల్చి చెప్పారంటూ ప్రచారం జరిగింది. ఇది జరిగిన రెండు



రోజులుకు మంత్రి నారా లోకేశ్ శాసనసభ్యులకు ఇచ్చిన విందులో కొలికపూడి కనిపించారు. దీంతో అధిష్టానంతో ఆయనకు సఖ్యత కుదిరిందనే అభిప్రాయం వ్యక్తమైంది.లేటెస్ట్‌గా కొలికపూడి పెట్టిన పోస్టు మరోసారి చర్చకు దారితీసింది. ఎప్పుడూ విలక్షణంగా పనిచేసే క్రమంలో వివాదాల్లో చిక్కుకుంటున్న ఎమ్మెల్యే కొలికపూడి ఈ సారి అత్యంత జాగ్రత్తగా వాట్సప్ పోస్టు రాశారు. అయితే ఆయన తన వాట్సప్ పోస్టులో వైసీపీ పార్టీ పేరు ప్రస్తావించడం తీవ్ర చర్చకు దారితీసింది.సీఎం చంద్రబాబు డైరెక్షన్స్ ప్రకారం బడ్జెట్‌పై సలహాలు సూచనల కోసం నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పెట్టాలని భావించిన ఎమ్మెల్యే..ఆ సమావేశానికి వైసీపీతో పాటు ఇతర పార్టీలను ఆహ్వానించారు. మిగతా కూటమి ఎమ్మెల్యేలకు భిన్నంగా కొలికపూడి వ్యవహరించడం చర్చనీయాంశం అయింది. ఈ విషయంపై పార్టీ అధిష్టానం నిలదీస్తే, తనకు రాజకీయంగా అనుభవం లేదని, ఎలా నడుచుకోవాలో మార్గనిర్దేశం చేయాలని సీనియర్లు తనకు సహకరించాలని కొలికపూడి కోరినట్లు వార్తలు వచ్చాయి.అయితే కొలికపూడి సహజ శైలినే ఆయనను కాంట్రవర్సీల్లోకి లాగుతుందన్న చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ దక్కదేమోనన్న అసంతృప్తి ఒకటి అయితే..తన ఎజెండా ప్రకారం పనిచేసుకుంటూ పోవడమే కొలికపూడిని కాంట్రవర్సీల్లో పడేస్తుందని అంటున్నారు. గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం శిక్షణ, మార్గ దర్శకత్వం అందించిన ఆయన..ఆ తర్వాత ప్రజా ఉద్యమాల్లో పనిచేశారు. అమరావతి రైతుల పక్షాన గళమెత్తి నిత్యం టీవీ డిబేట్లలో కూర్చొని పాపులర్ అయిపోయారు.కానీ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఉన్న పాపులారిటీ పోయేలా బిహేవ్ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..పైగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నప్పుడు సమస్యలపై ఎలా గళమెత్తినా నడుస్తుంది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఏ నెగెటివ్ కామెంట్ చేసినా అది ప్రభుత్వానికి, సీఎంకు బ్యాడ్‌నేమ్‌ను తెచ్చి పెడుతుందని అంటున్నారు. అందుకే పబ్లిక్ వాయిస్‌గా సక్సెస్ అయిన కొలికపూడి..పొలిటీషియన్‌గా నిలదొక్కుకోలేకపోతున్నారన్న టాక్ వినిపిస్తుంది.ఏదైనా ఘాటుగా మాట్లాడటం ఆయన స్టైల్. పైగా పార్టీ అంతర్గత సమావేశాల్లో మాట్లాడాల్సిన అంశాలను బహిరంగ సభల్లో ప్రస్తావించి..పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా కొలికపూడి వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే లోకేశ్‌తో భేటీ అయి సఖ్యతతో ఉన్నట్లు కనిపించిన కొలికపూడిని..పూర్తిగా దారిలోకి తీసుకురావాలని కోరుతున్నారట తిరువూరు టీడీపీ నేతలు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఔట్‌రైట్‌గా పార్టీ లైన్‌లోకి వస్తారో.? లేక యథావిధిగా తన స్టైల్‌నే ఫాలో అవుతారో వేచి చూడాలి.

# ఏపీలో మరో కొత్త రైల్వే స్టేషన్ రెడీ


**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు కూటమి ప్రభుత్వ చొరవతో ఊపందుకుంది. అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమైన ఈ స్టేషన్‌కు ట్రయల్ రన్ జరగనుంది. ఈ నడికుడి - శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడి, హైదరాబాద్-తిరుపతి మధ్య ప్రయాణ సమయం తగ్గుతుంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం చొరవతో ఊపందుకున్నాయి. ప్రకాశం జిల్లాలో పనులు చకచకా పూర్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఆ సమస్యలను పరిష్కరించారు. కొత్తూరు దగ్గర రైల్వే స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయింది. దీంతో కనిగిరి ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుంది. ఈ రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుంది. ఈ రైల్వే లైన్ నిర్మాణం చాలా వేగంగా ముందుకు సాగుతోంది. అత్యాధునిక సౌకర్యాలతో కనిగిరి వరకు పనులు దాదాపుగా సిద్ధమయ్యాయి. గత పదేళ్లుగా ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనికి ప్రాధాన్యత ఇచ్చి పనులు వేగవంతం చేసింది.కనిగిరి రైల్వే స్టేషన్ ఆధునిక సౌకర్యాలతో సిద్ధమైంది. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయాణికులు సులభంగా స్టేషన్‌కు చేరుకునేలా ప్రత్యేకంగా సీసీ రోడ్డును నిర్మించారు. స్టేషన్ చుట్టూ విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియాను అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల ప్రయాణికులు ఎంతో సౌకర్యవంతంగా రాకపోకలు సాగించవచ్చు. కనిగిరి, పామూరు మండలాల మధ్య 50 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు చాలా వేగంగా పూర్తి చేశారు రైల్వే అధికారులు. దీంతో నడికుడి నుంచి కనిగిరి ప్రాంతం వరకు రైలు ఇంజిన్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు. దీంతో మూడు దశాబ్దాలుగా కనిగిరి ప్రజలు ఎదురు చూస్తున్న కల త్వరలో నెరవేరనుంది. కనిగిరి మండలంలోని యడవల్లి, పోలవరం, కలగట్ల దగ్గర రైల్వే స్టేషన్లు, సిబ్బంది క్వార్టర్ల పనులు కూడా పూర్తయ్యాయి. వాస్తవానికి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఐదేళ్ల క్రితమే రైలు కూత వినిపించాల్సి ఉన్నా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వలేదు.. ఇతర సమస్యలను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యంగా



వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి.స్టేషన్‌లో హైలెవల్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత కోసం కాప్ సబ్‌టైప్ షెల్టర్లు నిర్మించారు. అవసరమైన చోట్ల నీటి కుళాయిలను కూడా ఏర్పాటు చేశారు. ప్రయాణికులు సేదతీరేందుకు విశ్రాంతి గది, టికెట్లు బుక్ చేసుకోవడానికి బుకింగ్ కౌంటర్ సిద్ధంగా ఉన్నాయి. స్టేషన్ ముందు భాగంలో పోర్టికో, అందమైన ల్యాండ్‌స్కేపింగ్ కూడా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. కనిగిరి రైల్వే స్టేషన్‌కు ట్రయల్ రన్‌గా రైలు రానుందని రైల్వే శాఖ డిప్యూటీ సీఈ తెలిపారు.గత నెలలో కూడా గూడ్సు రైలు కనిగిరి ప్రాంతానికి వచ్చింది. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన సామాగ్రిని తీసుకొని వచ్చింది. ఈ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ నుంచి బయలుదేరింది. ఇందులో రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఉంది. ఈ సామాగ్రిని కనిగిరి స్టేషన్‌లో దించారు. అక్కడి నుంచి నిర్మాణ స్థలాలకు తరలించారు. ఈ రైలు రాకతో స్థానికుల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైలును చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రైల్వే లైన్ నిర్మాణంఈ ప్రాంత అభివృద్ధికి కీలక ముందడుగు. ఈ లైన్ పూర్తయితే, ప్రయాణికులకు, సరుకు రవాణాకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కనిగిరితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది.నడికుడి - శ్రీకాళహస్తి మధ్య కొత్త రైల్వే లైన్‌లో భాగంగా ప్రకాశం జిల్లాలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇప్పటికే దర్శి, పొదిలి రైల్వే స్టేషన్‌లు సిద్ధం అయ్యాయి.. కనిగిరి రైల్వే స్టేషన్ పనులు కూడా పూర్తి చేసి ట్రయల్ రన్‌కు సిద్ధమయ్యారు. నడికుడి నుంచి ప్రకాశం జిల్లా వరకు దాదాపు 80 నుంచి 90శాతం వరకు పనులు పూర్తి చేశారు. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో పనులు చేపట్టనున్నారు. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది. అంతేకాదు ప్రయాణ సమయం, దూరం కూడా తగ్గుతుంది అంటున్నారు

# మే నెలల్లో మంటలు

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత పెరిగింది. అలాగే బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. పగటి వేళ ఉష్ణోగ్రతలు ఇప్పటికే గరిష్టానికి చేరుకున్నాయి. కొంచెం తెల్లవారు జామున మాత్రమే చలి కనిపిస్తుంది. మిగిలిన అన్ని వేళల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. వాతావరణ శాఖ అందించిన నివేదికల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల కొన్నిచోట్ల తేలికపాటి, మరొకొన్ని ప్రాంతాల్లో మోస్తరు వానలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆ తర్వాత మాత్రం మరింత ఎండలు తీవ్రమవుతాయని తెలిపింది.ఆంధ్రప్రదేశ్ లో నేడు కూడా పొడి వాతావరణం నెలకొని ఉంటుంది. ఉదయం వేళ దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశముంది. అలాగే పగటి ఉష్ణోగ్రతలు నేడు కూడా 35 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా మార్చి నెల నుంచి ఆంధ్రప్రదేశ్ ఎండలు దంచి



కొడతాయని అంటున్నారు. ఈసారి ఏపీలో నలభై ఎనిమిది డిగ్రీలు మార్చి, ఏప్రిల్ నెలలోనే టచ్ అవుతాయని అంటున్నారు. ఇక మే నెలలో ఎండల తీవ్రత ఎంతగా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తుంది. వర్షాలు పడిన తర్వాత ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందేనని అంటున్నారు.మరొకవైపు తెలంగాణలోనూ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ వెదర్ మ్యాన్ రిపోర్టు కూడా ఈసారి అధికంగా ఎండల తీవ్రత ఉంటుందని, అయితే ఈ నెలాఖరులో వానలు పడే అవకాశముందని తెలిపారు. నేడు రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని చెప్పింది. హైదరాబాద్ నగరంలోనూ పగటి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఇక ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అయితే 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాత్రి వేళ మాత్రం కనిష్టంగా 25 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కేవలం వర్షమే కాకుండా, కొన్ని జిల్లాల్లో వడగళ్ల తుపాను కూడా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వెదర్ మ్యాన్ అంచనా ప్రకారం వచ్చే వారం వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఫిబ్రవరి 22, 23 మరియు 24 తేదీల్లో తెలంగాణ అంతటా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో 20-40 మి.మీ వరకు మోస్తరు నుండి భారీ వర్షం పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన జిల్లాల్లో వర్షం మరియు వడగళ్ల వాన కురుస్తుందని తెలిపారు.

## గత పాలకులు పరిశ్రమల్ని తరిమేశారు

-మొదటిపేజీ తరువాయి

ప్రసాదాన్ని కూడా నాసిరకంగా తయారు చేయించార. ఆ పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదు. అలాంటి ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. వారు సరఫరా చేసిన కల్తీ నెయ్యిని పరీక్ష చేయించాం. జంతువుల కొవ్వు ఉందని ల్యాబ్ నివేదిక వచ్చింది. దీనిపై ఏర్పాటైన సిట్ విచారణ చేసి అది అసలు నెయ్యే కాదని చెప్పింది. వాళ్లు చేసిన తప్పును ఇతరుల పై నెట్టి వేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.వివేకా హత్య ఘటనలో నాటకాల రాయుడు రోజుకు ఓ వేషం వేశాడు. చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేంతగా నాటకాలు వేశారు. లడ్డూ ప్రసాదం అపవిత్రం చేశారని చెబితే అవినీతి జరిగిందని చెబుతుంటే తిరిగి హెరిటేజ్‌పై ఆరోపణలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నా ఒక్కడిదే కాదు ప్రజలందరిదీ కూడా. చెడును నిరాకరించే పరిస్థితి ప్రజల్లోనూ రావాలి. అప్పుడే రాజకీయ ప్రక్షాళన జరుగుతుంది. ఎన్నికల ముందు ఉన్నపళంగా నన్ను అరెస్టు చేస్తున్నామని చెప్పి జైల్లో వేశారు. కేవలం ప్రజల కోసమే, రాష్ట్రం కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నాను. జైల్లో నుంచి తిరిగి రారని చాలా మంది నాకు చెప్పారు. నేను ఏనాడు భయపడలేదు. సాక్షాత్తూ శ్రీవేంకటేశ్వర స్వామి ఫోటోను కూడా శాసన మండలిలోకి తీసుకువెళ్లి రాజకీయం చేశారు. చెప్పులు వేసుకుని, వేంకటేశ్వరస్వామి ఫోటోను విసిరివేస్తారా.? ఎందుకు వాళ్లకింత అహంకారం? రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారు. పరామర్శలని చెప్పి వెళ్లి వాళ్ల కార్ల కింద మనుషుల్ని చంపేస్తారు. బూతులు తిట్టిన వాళ్లను, రౌడీయిజం చేసిన వాళ్లను పరామర్శించే వ్యక్తులు..వాళ్ల కారు కింద పడిన వారిని మాత్రం పరామర్శించరు. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి దానిని అపవిత్రం చేసిన వ్యక్తులు తిరిగి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దొంగే దొంగా దొంగా అనే పరిస్థితి వచ్చింది. దీనిని అడ్డుకుని తీరతాం అని సీఎం ఎన్.చంద్రబాబు నాయుడు అన్నారు.

## ఏపీ లిక్కర్ స్కాం

## ఏ2 నిందితుడు వాసుదేవరెడ్డికి రిమాండ్

-మొదటిపేజీ తరువాయి

విధించింది. దీంతో పోలీసులు వాసుదేవరెడ్డిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సిట్ అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ మద్యం కుంభకోణంలో వాసుదేవరెడ్డి పాత్రే అత్యంత కీలకమని సిట్ నిర్ధారించింది. లభించిన సాంకేతిక ఆధారాలు, ఎఫ్‌ఎస్‌ఎల్ రిపోర్టులు, విచారించిన సాక్షుల వాంగ్మూలాలన్నీ వాసుదేవరెడ్డి ప్రమేయాన్ని స్పష్టం చేస్తున్నాయని రిపోర్టులో పేర్కొంది. మద్యం అమ్మకాలు, కొనుగోళ్లు, ఆర్డర్లు, సరఫరా వరకు మొత్తం వ్యవహారాన్ని వాసుదేవరెడ్డి తన కనుసన్నల్లోనే నడిపారని సిట్ తెలిపింది. ఇూాదీజూ కార్యకలాపాలు ఆన్‌లైన్‌లో ఉండగా, ఎలాంటి అనుమతులు లేకుండా వాటిని మ్యాన్యువల్‌గా మార్చడంలో ఆయన కీలకపాత్ర పోషించినట్లు తేలింది. ఈ కుంభకోణంలో ఒక సిండికేట్‌గా ఏర్పడి అధికారులు, సిబ్బందిని నడిపించారని, ఈ కేసులో ఏ1గా ఉన్న రాజశేఖర్ రెడ్డి, అతని అనుచరుల ద్వారా సెటిల్‌మెంట్‌లు చేశారని సిట్ తన రిపోర్టులో వివరించింది.

## రూ. 49 లక్షలు స్వాహా

-మొదటిపేజీ తరువాయి

వచ్చే కాల్స్?కు స్పందించవద్దని పోలీసులు ఆ రిటైర్డ్ ఉద్యోగికి చిలక్కి చెప్పినట్లు చెప్పారు. రూ.72.50 లక్షలు బదిలీ చేసేందుకు బ్యాంకుకు వచ్చిన అతణ్ని వెనక్కి పంపించారు. ఎవరైనా ఇబ్బంది పెడితే తమను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. 15 రోజుల్లో మళ్లీ సైబర్ నేరగాళ్ల నుంచి అతనికి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో మోసగాళ్లకు రూ.49 లక్షలు బదిలీ చేశారు ఆ విశ్రాంత ఉద్యోగి.

విజయవాడలో స్థిరపడిన స్టీల్ ప్లాంట్ విశ్రాంత ఉద్యోగికి గత నెలాఖరులో ఈడీ నుంచి ఫోన్? చేస్తున్నామంటూ ఓ కాల్ వచ్చింది. మీ పై కేసులు ఉన్నాయని బెదిరించారు. యూనిఫాంలో వీడియో కాల్ చేసిన వ్యక్తి రూ.72.50 లక్షలు ఇవ్వాలని, అలా చేస్తే మీ కేసు మాఫీ చేస్తానని అన్నాడు. దీంతో రిటైర్డ్ ఉద్యోగి విజయవాడ రామచంద్రనగర్?లోని ఎస్?బీఐ బ్రాంచికి వెళ్లారు. తన పేరిట ఉన్న రూ.78 లక్షల ఫిక్స్?డ్ డిపాజిట్లను రద్దు చేసుకున్నారు. అందులో నుంచి రూ.72.50 లక్షలను మరో అకౌంట్?కు బదిలీ చేయాలని కోరారు. అనుమానం వచ్చిన బ్యాంకు అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఖాతా నంబరు పరిశీలిస్తే అది కోల్‌కతాకు చెందినదని తేలింది.

అవగాహన కల్పించిన వినలేదు : దీంతో పోలీసులు ఆ లావాదేవీ నిలివేశారు. డిజిటల్ అరెస్టు మోసాలపై అవగాహన కల్పించారు. తర్వాత మళ్లీ బ్యాంకుకు వచ్చిన విశ్రాంత ఉద్యోగి బెంగళూరుకు మారిపోతున్నాము అంటూ ఎఫ్?డీ క్లోజ్ చేశారు. ఆ మొత్తాన్ని తన పొదుపు అకౌంట్?లోకి బదిలీ చేయించుకున్నారు.

అనంతరం ఇండియన్ బ్యాంకులో అకౌంట్ తెరిచారు. అక్కడి నుంచి మోసగాళ్ల ఖాతాకు రూ.49 లక్షలు బదిలీ చేశారు ఆ విశ్రాంత ఉద్యోగి. ఆ సమయంలో బ్యాంకు సిబ్బంది అతన్ని ప్రశ్నించారు. ఆయన తెలిసిన వ్యక్తికే పంపిస్తున్నామని చెప్పారు. తీరిగ్గా 4 రోజుల తర్వాత పోలీసులను ఆశ్రయించారు. తనకు మళ్లీ అదే ఫోన్ కాల్ వచ్చిందనీ, మోసగాళు బెదిరించడంతో బదిలీ చేశానని ఆయన పోలీసులకు చెప్పారు. తాను పోగొట్టుకున్న సొమ్మును తిరిగి ఇప్పించాలని అర్థించారు.

ఇదిలా ఉండగా మరోవైపు సైబర్ నేరాల పట్ల ఉన్న అవగాహనతో ఓ వృద్ధ జంట చాకచక్యంగా బయటపడ్డారు. పోలీసులు కల్పిస్తున్న అవగాహనతో సైబర్ నేరస్థులకు చెక్ పెట్టారు. కృష్ణా జిల్లా ఉయ్యూరులో సైబర్ నేరస్థుల నుంచి ఈ మధ్యకాలంలో రిటైర్డ్ అయిన వృద్ధులను లక్ష్యంగా చేసుకొని కోట్లు కొల్లగొడుతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరం నుండి కృష్ణా జిల్లా ఉయ్యూరు టౌన్ పోలీసులు ఇద్దరు వృద్ధులను కాపాడారు.

డిజిటల్ అరెస్ట్ అనే పదం కానీ పద్ధతి గాని ఎక్కడా లేదని ముంబై క్రైమ్ బ్రాంచ్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, కస్టమ్స్, సీబీఐల నుండి మాట్లాడుతున్నాం మీ ఆధార్ కార్డు సిమ్ కార్డులు మనీ ల్యాండరింగ్?లో ఇరుక్కున్నాయి లేదంటే డ్రగ్స్ రవాణాలో ఇన్వాల్వ్ అయ్యి ఉన్నాయి, అని ఎవరైనా బెదిరిస్తే వెంటనే స్థానిక పోలీస్ వారికి గాని, 1930 గాని రిపోర్ట్ చేయాలని ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలియజేశారు.వచ్చే కాల్స్?కు స్పందించవద్దని పోలీసులు ఆ రిటైర్డ్ ఉద్యోగికి చిలక్కి చెప్పినట్లు చెప్పారు. రూ.72.50 లక్షలు బదిలీ చేసేందుకు బ్యాంకుకు వచ్చిన అతణ్ని వెనక్కి పంపించారు. ఎవరైనా ఇబ్బంది పెడితే తమను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. 15 రోజుల్లో మళ్లీ సైబర్ నేరగాళ్ల నుంచి అతనికి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో మోసగాళ్లకు రూ.49 లక్షలు బదిలీ చేశారు ఆ విశ్రాంత ఉద్యోగి.

విజయవాడలో స్థిరపడిన స్టీల్ ప్లాంట్ విశ్రాంత ఉద్యోగికి గత నెలాఖరులో ఈడీ నుంచి ఫోన్? చేస్తున్నామంటూ ఓ కాల్ వచ్చింది. మీ పై కేసులు ఉన్నాయని బెదిరించారు. యూనిఫాంలో వీడియో కాల్ చేసిన వ్యక్తి రూ.72.50 లక్షలు ఇవ్వాలని, అలా చేస్తే మీ కేసు మాఫీ చేస్తానని అన్నాడు.


దీంతో రిటైర్డ్ ఉద్యోగి విజయవాడ రామచంద్రనగర్?లోని ఎస్?బీఐ బ్రాంచికి వెళ్లారు. తన పేరిట ఉన్న రూ.78 లక్షల ఫిక్స్?డ్ డిపాజిట్లను రద్దు చేసుకున్నారు. అందులో నుంచి రూ.72.50 లక్షలను మరో అకౌంట్?కు బదిలీ చేయాలని కోరారు. అనుమానం వచ్చిన బ్యాంకు అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఖాతా నంబరు పరిశీలిస్తే అది కోల్‌కతాకు చెందినదని తేలింది.

అవగాహన కల్పించిన వినలేదు : దీంతో పోలీసులు ఆ లావాదేవీ నిలివేశారు. డిజిటల్ అరెస్టు మోసాలపై అవగాహన కల్పించారు. తర్వాత మళ్లీ బ్యాంకుకు వచ్చిన విశ్రాంత ఉద్యోగి బెంగళూరుకు మారిపోతున్నాము అంటూ ఎఫ్?డీ క్లోజ్ చేశారు. ఆ మొత్తాన్ని తన పొదుపు అకౌంట్?లోకి బదిలీ చేయించుకున్నారు.

అనంతరం ఇండియన్ బ్యాంకులో అకౌంట్ తెరిచారు. అక్కడి నుంచి మోసగాళ్ల ఖాతాకు రూ.49 లక్షలు బదిలీ చేశారు ఆ విశ్రాంత ఉద్యోగి. ఆ సమయంలో బ్యాంకు సిబ్బంది అతన్ని ప్రశ్నించారు. ఆయన తెలిసిన వ్యక్తికే పంపిస్తున్నామని చెప్పారు. తీరిగ్గా 4 రోజుల తర్వాత పోలీసులను ఆశ్రయించారు. తనకు మళ్లీ అదే ఫోన్ కాల్ వచ్చిందనీ, మోసగాళు బెదిరించడంతో బదిలీ చేశానని ఆయన పోలీసులకు చెప్పారు. తాను పోగొట్టుకున్న సొమ్మును తిరిగి ఇప్పించాలని అర్థించారు.

ఇదిలా ఉండగా మరోవైపు సైబర్ నేరాల పట్ల ఉన్న అవగాహనతో ఓ వృద్ధ జంట చాకచక్యంగా బయటపడ్డారు. పోలీసులు కల్పిస్తున్న అవగాహనతో సైబర్ నేరస్థులకు చెక్ పెట్టారు. కృష్ణా జిల్లా ఉయ్యూరులో సైబర్ నేరస్థుల నుంచి ఈ మధ్యకాలంలో రిటైర్డ్ అయిన వృద్ధులను లక్ష్యంగా చేసుకొని కోట్లు కొల్లగొడుతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరం నుండి కృష్ణా జిల్లా ఉయ్యూరు టౌన్ పోలీసులు ఇద్దరు వృద్ధులను కాపాడారు.

## సిదిలవ్యవస్థ లో ఉన్న కూడేరు ఎంపీడీవో ఆఫీస్ పనులను పరిశీలిస్తున్న కుడేరు ఎంపీపీ నారాయణరెడ్డి



**ప్రజజ్యోతి పిబ్రవరి 21 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కుడేరు ఎంపీడీవో ఆఫీస్ శిథిలా వ్యవస్థకు చేరిన కూడేరు ఎంపీడీవో ఆఫీస్ పనులను పరిశీలిస్తున్న కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి మరియు కొరకోడు సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు మరియు పంచాయతీరాజ్ జేఈ రమణయ్య, కాంట్రాక్టర్ బాలకృష్ణ కోడేరు ఎంపీడీవో ఆఫీస్ కు కాంక్రీట్ వేస్తున్న సందర్భంగా అక్కడికి వెళ్లి కాంక్రీట్ పనులను పరిశీలించడం జరిగింది.

## ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే సర్వే ద్వారా పేద ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

**ప్రజాజ్యోతి న్యూస్ ఫిబ్రవరి 21 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే ద్వారా పేద ప్రజలు మోసపోతున్నారు ఈ సర్వే ద్వారా దాదాపుగా పాత కార్లు ఉన్న ఉన్నాయని విద్యుత్తు విద్యుత్ యూనిట్లో ఎక్కువ యూనిట్లు కాలుస్తున్నారని మరియు ఇన్కమ్ టాక్స్ ఐటీ రిటర్న్ ఉన్నాయనీ ఈ సర్వే ద్వారా పేద ప్రజలు మోసపోతున్నారని తెలియజేశారు.

## ఉరవకొండలో వైయస్ఆర్‌సీపీ కార్యకర్త కుటుంబానికి వైయస్ఆర్‌సీపీ భరోసా



**ప్రజా జ్యోతి న్యూస్ ఫిబ్రవరి 21 రాయలసీమ ఇన్చార్జ్** చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడుశనివారం ఉదయం పెళ్లికి వెళ్తూ కారు ప్రమాదంలో మృతి చెందిన వైయస్ఆర్‌సీపీ కార్యకర్త కురుబ నాగేష్ విషయం తెలుసుకుని కురుబ నాగేష్ మృతదేహానికి నివాళులు అర్పించి. అతని కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సిపి వీరన్న మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రతి నెల మూడో శనివారం నాడు నిర్వహించు స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అహోబిలం గ్రామపంచాయతీ నందు గల స్కూల్ పిల్లలతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించి ఈ నెలకు సంబంధించిన జీరో లిట్టర్ గవర్నెన్స్ గురించి అక్కడి వారందరికీ తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంనకు మండల ప్రత్యేక అధికారి శ్రీ హరి గోపాల్ ,డి ఎల్ డి ఓ శ్రీ శివా రెడ్డి నంద్యాల వారు మరియు మండల అభివృద్ధి అధికారి అలాగే మండల స్థాయి అధికారులు అందరూ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగినది.

## గవిమట చంద్రమౌళేశ్వర స్వామి దర్శించుకున్న ఉరవకొండ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి



**ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇన్చార్జ్ :** ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ పట్టణంలో ఉన్న ప్రసిద్ధ పుణ్య క్షేత్రం గవిమట చంద్రమౌళేశ్వర స్వామి రథోత్సవ సందర్భంగా ఉరవకొండ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి గారు నాయకులతోపాటు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తదనంతరం గవిమట పీఠాధిపతి గారి కలిసి ఆశీర్వాదం తీసుకొని ఆయనని సన్మానించారు.

# అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ కార్యక్రమం

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని కందుకూరు రోడ్డు వైపు ఉన్న ఐడీఎస్ హైస్కూల్లో కరస్పాండెంట్ మరియు అపుస్మ కోశాధికారి వై ఎన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ టౌన్ సి ఐ ఎం యుగంధర్ విచ్చేసి ప్రిన్సిపాల్ లింగారెడ్డి, తెలుగు ఉపాధ్యాయుడు షేక్షావలి విద్యార్థి బృందంతో కలిసి తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాల అర్పించి జై తెలుగుతల్లి, దేశభాషలందు తెలుగు లెస్స, మాతృభాష తల్లిపాల వంటిది, పరాయి భాష పోత పాల వంటిది అని నినాదాలతో తెలుగు భాషను పరిరక్షకుందాం పరిరక్షించుకుందాం అంటూ ప్రతిజ్ఞ చేసి తెలుగు ఉపాధ్యాయుడు షేక్షావలి కి, తెలుగు భాషాభిమాని టౌన్ సీఐ ఎం యుగంధర్ కి శాలువతో పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ టౌన్ సిఐ యుగంధర్ సార్ గారు మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మన మాతృభాష అయినా తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగు వాళ్ళమైన మన అందరిదీ అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషను నేర్చుకుంటూ తెలుగు భాషను విస్మరించవద్దు అన్నారు. అమ్మ భాషను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. విద్యార్థులు తెలుగు పద్యాలు తెలుగు వ్యాకరణం వేమన భాస్కర సుమతి




శతకాలను నేర్చుకోవడం వల్ల సంస్కారవంతులుగా మెలుగుతారని సూచిస్తూ ఆంగ్ల భాషలో మోజులో పడి మన తెలుగు భాష వ్యవహారిక భాషలో 40% పదాలు మర్చిపోతున్నారని మన పూర్వికుల మూలాలను మన సంస్కృతిని మరువ వద్దన్నారు. ఈ సందర్భంగా అపస్మా అధ్యక్షుడు అమిర్ భాష మాట్లాడుతూ తెలుగువాడిగా జీవించు తెలుగు భాషను సంరక్షించు అమ్మ భాషను మరిచిపోతే అమ్మను మర్చిపోయినట్లే సూచిస్తూ తెలుగు భాషను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అయితే ఇంకా ఎక్కువగా దృష్టి పెట్టి తెలుగు భాషను ప్రోత్సహిస్తూ కార్యాలయాల కార్యక్రమాలు తెలుగులోనే నిర్వర్తించాలని ప్రభుత్వానికి సూచించారు. తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగురామ్మూర్తిని కందుకూరి వీరేశలింగం పంతులు సేవలను కొనియాడారు. భాషాభిమానుల ఉద్యమాల ప్రాణార్పణల త్యాగాల ఫలితంగా ప్రపంచంలోని మాతృభాష ఉనికిని కాపాడుకునేందుకు యునెస్కో 1999 వ సంవత్సరం తీర్మానం చేసి 2000 సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం జరుపుకుంటూ మాతృభాషను కాపాడుకోవాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు షేక్షావలి మాట్లాడుతూ తెలుగు భాష అమృత అమృతము కంటే మధురమైనదని తెలుపుతూ తెలుగు భాషను గౌరవిస్తూ ప్రపంచానికి చాటి చెపుదాం అన్నారు.

# ఆహోబిలంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### 284 మద్యం సీసాలు స్వాధీనం, 8 మందిపై చర్యలు.

### చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

### ---ఆళ్లగడ్డ డీఎస్పీ కే .ప్రమోద్

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు,శనివారం తెల్లవారుజామున అహోబిలంలో ఆళ్లగడ్డ డిఎస్పి కే .ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లోని సుమారు 50 మంది సబ్ డివిజన్ అధికారులు మరియు సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది.ఈ ఆపరేషన్‌లో మొత్తం 8 మంది వ్యక్తుల వద్ద నుండి 284 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో, 247 విస్కీ బాటిల్స్ ,, 37 బీర్ బాటిల్స్ అదనంగా ముఖ్య ప్రదేశాలలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు మరియు అనుమానితుల ఇళ్లలో కూడా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ ఆహోబిలం ఒక ప్రతిష్ఠాత్మక పుణ్యక్షేత్రం అని, ఇక్కడ అక్రమ మద్యం విక్రయాలు, నాటు సారా, రౌడీయిజం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు సహించబోమని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో ఆళ్లగడ్డ రూరల్ సి ఐ బి.వి. రమణ, ఆళ్లగడ్డ రూరల్ ఎస్ ఐ వరప్రసాద్, ఉయ్యాలవాడ ఎస్ ఐ రామిరెడ్డి, చాగలమరి ఎస్ ఐ రాజారెడ్డి,ఆళ్లగడ్డ టౌన్ ఎస్ ఐ పీరయ్య, రుద్రవరం ఎస్ ఐ జయప్ప తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులపై కార్పొరేషన్ అధికారుల వివక్ష విడనాడాలి

### తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి.




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** శనివారం నాడు స్థానిక పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణం నందు కడప నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఆమరణ నిరాహార దీక్షలకు సంఘీభావంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఏఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ కడప నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులను చెత్త పన్ను వసూలు చేశారని నెపంతో విధులనుండి తొలగించడం దుర్మార్గమైన చర్య అని కార్మికులు తమపై అధికారులైన సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శుల ఉత్తర్వుల మేరకే పని చేస్తారు తప్ప స్వతంత్రంగా పనిచేయరనే విషయాన్ని నగరపాలక సంస్థ అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రహించాలని చెత్త పన్ను వసూళ్లలో కీలక పాత్ర పోషించి అవినీతికి పాల్పడిన సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శులను సస్పెండ్ చేసిన తర్వాత తిరిగి విధుల్లోకి తీసుకొని ఏ సంబంధం లేని కార్మికుల్ని విధుల్లోకి తీసుకోకపోవడం అధికార పాలకవర్గాలు దళిత కార్మికుల పైన వివక్ష చూపడమేనని తెలియజేశారు. అలాగే కార్మికులు గొంతెమ్మ కోరికలు అడగడం లేదని అధికార పాలకవర్గాలు ఆ సమస్యల పరిష్కారం పట్ల దృష్టి పెడితే ఒక్కరోజులో పరిష్కారం అయ్యే సమస్యలను కూడా పరిష్కరించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం వల్లే కార్మికులు ఆందోళన బాట పట్టవలసి వచ్చిందని ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని తొలగించిన కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉపాధి అవకాశం కల్పించాలని, కోవిడ్-19, అదనపు కార్మికులకు కామన్ షెడ్యూల్ రేట్స్ ప్రకారం రోజువారి వేతనం 615/- చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల మీనమేషాలు లెక్కించి జాప్యం చేస్తే ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికుల ఆరోగ్యం విషమించే పరిస్థితి ఏర్పడుతుందని దానికి నగరపాలక సంస్థ అధికార పాలకవర్గాలే పూర్తి బాధ్యత వహించ వలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నాగరపు సత్యరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, ఉపాధ్యక్షురాలు దియ్యాల దేవమ్మ, కార్యదర్శులు గంటా శ్రీనివాసులు, బద్వేలు ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్ కార్మికులు మురళి, నాగరాజు, రామకృష్ణ,అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల మత్తులో వ్యక్తి వికాసం చిత్తు

### మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన అవసరం

### సమాజం పై మత్తు పదార్థాల దుష్ప్రభావాలు




**ఫిబ్రవరి 21 మైలవరం (ప్రజా జ్యోతి) :** ప్రతి వ్యక్తి మానసిక వికాసాన్ని పెంపొందించుకుంటూ నిర్మాణాత్మకమైన పౌరుడుగా ఎదిగినప్పుడే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందని మైలవరం ఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. అమృతహస్తం సేవా సంస్థ, మోరగుడి వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేపరాల వేదికగా "మాదకద్రవ్యాలు-వ్యక్తిత్వ వికాసం పై దుష్ప్రభావాలు" అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వీరితోపాటు ఎక్సయిజ్ సీఐ సరితారెడ్డి, డా. లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. మాదకద్రవ్యాల జాడ్యం విస్తరిస్తూ విచక్షణను కోల్పోయి అనేక సాంఘిక వ్యతిరేక చర్యలలో పాల్గొంటూ జైలు పాలవడం లేదా ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్నదన్నారు. ఈ సందర్భంగా ఇటీవల చోటు చేసుకున్న వివిధ సంఘట నలను ఉదహరించారు. ఎక్సైజ్ సీఐ సరితా రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం గ్రామాలలో బీడులు త్రాగడంతో ప్రారంభమై సారా వరకు విస్తరించి విస్తరించి తర్వాత గంజాయి, కోకైన్ వంటే పదార్థాల స్థాయికి చేరుకుంటున్నారని, విద్యార్థులుగా దీనిని గమనించి ఆత్మ నిగ్రహాన్ని ప్రదర్శిస్తూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య మాట్లాడుతూ వేపరాల విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ప్రతిభా ప్రదర్శనలో ముందుకెళుతున్నారని తెలియజేశారు. సమావేశానికి ముందు జీవశాస్త్ర ఉపాధ్యాయుడు నరసింహులు ఆధ్వర్యంలో విద్యార్థులచే గ్రామ వీధుల యందు ర్యాలీ నిర్వహిస్తూ పొగ త్రాగడం, సారా త్రాగడం మానేస్తూ అర్థవంతమైన జీవితం గడపాలనే సందేశాన్ని ప్రజలకు ఇవ్వడమైనది. అనంతరం వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలలో విజేతలకు అమృత హస్తం సేవా సంస్థ ప్రతినిధి శ్రీనివాసులు గారు బహుమతులను అందజేశారు. వ్యాసరచనలో స్వప్న, నాగ సత్యవాణి, దీక్షిత వక్తృత్వంలో త్రిష, బిందు మాధవి, సురేష్ డ్రాయింగ్ లో దీప, మహేష్, మోహన లు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించినట్లు నిర్వాహకుడు నరసింహులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ డే నిర్వహించిన సిపిఎం నాయకులు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** నేడు రెడ్ బుక్ డే సందర్భంగా బద్వేల్ పట్టణంలో సుందరయ్య భవనం నందు సిపిఎం పార్టీ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే నిర్వహించి రెడ్ బుక్కు లో ఉన్న సారాంశాన్ని చదివి పార్టీ సభ్యులకు తెలపడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి, చాంద్ భాష .సిపిఎం పార్టీ బద్వేల్ టౌన్ కమిటీ సభ్యులు ఎం, చిన్ని ,మాట్లాడుతూ ఫిబ్రవరి 21, 1848.లండన్‌లోని ఒక మామూలు ముద్రణాలయం నుంచి వెలువడిందో పుస్తకం..అది చిన్న పుస్తకం – – కానీ పెద్ద ప్రకంపనం అది చేసిన శబ్దం ఖండాల్ని దాటి చరిత్రను కుదిపేసింది.దాని పేరే "కమ్యూనిస్టు ప్రణాళికఆ రోజునే మనం "రెడ్ బుక్ డే"గా గుర్తు చేసుకుంటాం.కానీ, కమ్యూనిస్టు ప్రణాళిక మాత్రం ప్రపంచమంతటా ప్రశ్నల కొడవళ్లై మొలిచింది.ఆస్తి ఎవరి చేతుల్లో ఉంది? శ్రమ ఎవరు చేస్తున్నారు? లాభం ఎవరు పొందుతున్నారు? ఈ మూడు ప్రశ్నలతోనే ఒక వ్యవస్థను విచ్ఛిన్నం చేసి చూపగలిగింది. 1848 నుండి 2026 వరకు ప్రపంచం చాలా మారింది. కారల్ మార్క్స్,ఫ్రెడరిక్ ఎంగెల్స్‌లు రచించిన ఈ చిన్న గ్రంథం, విశ్వవ్యాపితంగా మహా సంభాషణలకు నాంది పలికింది. "ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీలేదు బానిస సంకెళ్లు తప్ప" అంటూ శ్రామికవర్గానికి ఇచ్చిన ఈ పిలుపు పెట్టుబడిదారీ వర్గాన్ని ఉలికిపాటుకు గురిచేసింది.సమాజ చరిత్రంతా వర్గపోరాటాల చరిత్రే" అన్న వాక్యం కేవలం ఓ సిద్ధాంత ప్రకటన కాదు,శతాబ్దాల అణచివేతలపై చారిత్రక తీర్పు. రాజ్యాల గోడలపై గీసిన ఎర్రని గీత. తరతరాల దోపిడీ పీడనలకు స్పష్టమైన రాజకీయ సవాలు. ఈ చిన్న పుస్తకం ద్వారా ప్రపంచాన్ని మార్చాలనే మహోన్నత ఆశయానికి నాంది పలికారు మార్క్స్, ఎంగెల్స్‌లు. అందుకే ఈ రోజును ప్రపంచమంతా "రెడ్‌బుక్ డే"గా జరుపుకుంటోంది. అయితే ఇది కేవలం ఒక చరిత్రను జ్ఞాపకం చేసుకోవడం మాత్రమే కాదు. అది సంధించిన ప్రశ్నను ముందుకు తీసుకుపోవడం. రెడ్‌బుక్ డే అంటే ఉద్వేగాలను మహిమాన్వితం చేయడం కాదు, తలవంచని ఆలోచనలను తలకెత్తుకోవడం. కమ్యూనిస్టు ప్రణాళిక ప్రతిపాదించిన సామ్యవాద భావజాలాన్ని మరింత ముందుకు తీసుకుపోవడం. చాలా అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బద్వేల్ టౌన్ కమిటీ సభ్యులు శివకుమార్ ,సుబ్బరాయుడు,మోక్షమ్మ ,అనంతమ్మ ,అట్లూరు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ,రమణయ్య ,సిపిఎం నాయకులు కొండయ్య ,అన్వర్ భాష ,ప్రసాద్,బాబయ్య , రాజగోపాల్ ,వెంకటేష్ ,మహమ్మద్ అలీ, వెంకటసుబ్బయ్య ,రామసుబ్బయ్య ,మస్తాన్ బి ,స్వప్న ,సరస్వతి ,రాజు ,అన్వర్ ప్రభాస్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన బిజెపి యువమోర్చ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని: కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్



**గుంతకల్లు ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన బిజెపి యువమోర్చ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఆలం నవాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ మాలిక్ సాబ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నబి రసూల్, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఖాదర్ వలీ, సీనియర్ నాయకులు ఎం. మహేంద్ర,గోపాల్,గోపి శనివారం గుంతకల్లు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 20 వ తేదీన అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై బిజెపి యువమోర్చా నాయకు లు గుంపులు గుంపులుగా చేరుకొని కోడిగుడ్లతో టమాటా లతో కాంగ్రెస్ కార్యాలయం పై విసురుతు, కాంగ్రెస్ కార్యాల యంలోకి బలవంతంగా వెళ్లి అక్కడున్న ఫర్నిచర్ ను, ఫ్లెక్సీ లను ధ్వంసం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులను దూషిస్తూ కాంగ్రెస్ కార్యాలయం పై దాడి చేయడం జరిగింది.అయితే ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్ప డుతుంటే ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నిరసన తెలియజేశారు. అక్కడ సమాధానం చెప్పలేని బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పై దాడి చేశారు. ఢిల్లీలో జరిగిన సంఘ టన దృష్టిలో ఉంచుకొని అనంతపురం బీజేపీ యువ మోర్చా నాయకులు గుంపులు గా చేరి అనంతపురం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం పై దాడి చేయ డం రాజకీయపరంగా ఇది మంచిది కాదని,ప్రజాస్వా మ్యం లో ఉండి రౌడీయిజం చేయడమనేది అధికార అహంకారమని అన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కలను చూస్తున్న ఈ ప్రభుత్వం ఇలాం టి వాటికి ప్రోత్సహించి ప్రతిప క్ష,విపక్షాలను భయపెట్టే విధం గా చేయాలని చూస్తుందని, కానీ ఇలాంటి వాటికి కాంగ్రెస్ పార్టీ భయపడదు,ప్రజా సమ స్యలపై నిరంతరం పోరాటం చేయడానికి మరింత కృషి చేసి ప్రజల పక్షాన నిలబడుతుంది. తాటాకు చప్పులకు భయపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదు... రాజకీయపరంగా ప్రజాక్షేత్రంలో ఎదు ర్కోవాలి తప్ప దాడులు దౌర్జన్యాలు చేయడం మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాము. ఎవరైతే అనంత పురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై బీజేపీ యువమోర్చా నాయకులు మరియు దాడిలో పాల్గొన్న వారిని వెంటనే అరెస్టు చేయా లని అనంతపురం జిల్లా ఎస్పీ ని కోరుతూ... ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.

# ఎల్లా వత్తుల సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత.



**రుద్రవరం ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :**రుద్రవరం మండల కేంద్రం రుద్రవరం తో పాటు ఎల్లా వత్తుల విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిచి వేస్తున్నట్లు విద్యుత్ ఏఇ రాజశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూరుద్రవరం ఁ ఎల్లావత్తల సబ్ స్టేషన్ క్రింద ఉన్న రైతులకు తెలియజేయడం ఏమనగా 22-02-2026 వ తేదిన ఆదివారం కనుక రుద్రవరం ఁ ఎల్లవత్తల సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి మధ్యాహ్నం 01-00 గంటల వరకు సప్లై ఉండదు కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది, అలాగే త్రీ ఫేస్ సప్లై టైం ని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం 03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన 3 గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత సప్లై ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మీ భూమి- మీ హక్కు సర్వే ప్రారంభం.



**చింతూరు.ఫిబ్రవరి 21ప్రజాజ్యోతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రీ సర్వే చేపట్టామని చింతూరు తాసిల్దార్ సయ్యద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకంలో భూమి సర్వే చేసి హక్కుదారులను గుర్తించి వారికి పట్టాదారు పాస్ పుస్తకము జారీ చేయుటకు చింతూరు మండలంలోని ముంపుకు గురికాని 51 రెవెన్యూ గ్రామాలకు సర్వే చేయుటకు షెడ్యూల్ ప్రకటించడం అయినదని తెలిపారు. అందులో భాగంగా మొదటిగా ఈరోజు ఏడుగురాళ్లపల్లి గ్రామ పంచాయతీలోని బలిమెల గ్రామంలో, తుమ్మల గ్రామ పంచాయతీలోని వెంకటరామపురం గ్రామంలో రీ సర్వేను రోవర్ సహాయంతో సర్వే చేపట్టామని తెలిపారు . ఇందుకు సంబంధించి భూ హక్కుదారులు భూమికి సంబందించి రికార్డులను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామా సర్వేయర్లు సమర్పించవలేనని పేర్కొన్నారు . ఈ షెడ్యూల్ ఫిబ్రవరి 2026 నుండి మే నెల 2026 వరకు జరుగుతాయని తాసిల్దార్ తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## స్వచ్ఛరథం వాహనాన్ని ప్రారంభించిన కూటమి నాయకులు



**హోళగుంద, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి న్యూస్ –** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూనే ఆరోగ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో విజయ లలిత, అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్, కూటమి నాయకులు అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛంద్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నందు పంచాయతీ సర్పంచు చలువాది రంగమ్మ అధ్యక్షతన, ఎంపీడీవో విజయలలిత,డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, పంచాయతీ అధికారి రాజశేఖర్ గౌడ్, కూటమి నాయకులు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల, పట్టణాల స్వచ్ఛత కోసం ఎన్నో నిధులను వెచ్చిస్తోందని, అలాంటప్పుడు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచటం కోసం తమవంతుగా కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో పరిశుభ్రతను పెంచేలా ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారనీ, ఇందులో భాగంగా మండలానికో స్వచ్ఛరథం కేటాయించారని తెలిపారు.ఈ స్వచ్ఛరథాలు వారానికోసారి గ్రామంలోకి వస్తాయని.. ప్రజలు చెత్త అందించి, ఉచితంగా నిత్యావసరాలు పొందవచ్చని తెలిపారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి శేషగిరి, కూటమి నాయకులు జెండా ఊపి స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి శేషగిరి, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,నాయకులు తోక వెంకటేష్,సొసైటీ డైరెక్టర్ ప్రసాద్, టిడిపి మైనారిటీ నాయకులు ఆదాం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, వైద్య సిబ్బంది, సర్పంచ్ తనయుడు పంపాపతి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరు కానున్న యువ నేత ప్రణయ్ రెడ్డి



**ప్రజాజ్యోతి న్యూస్ ఫిబ్రవరి 21 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** 22.02.2026 నా ఉరవకొండ నియోజకవర్గం లో జరుగు వివాహ వేడుకలకు హాజరు కానున్న రాయలసీమ జోనల్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వై ప్రణయ్ రెడ్డి ఉదయం 9.30గంటలకు కూడేరు మండలం మరుట్ల 2 వ కాలనీ,ఉదయం 10.15 గంటలకు విడపనకల్ మండలం పాల్తూరు గ్రామం10.40గంటలకు విడపనకల్ మండలం ఉండబండ 11.15 ఉరవకొండ పట్టణశీ లో జరుగు వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలుపునున్న యువ నేత ప్రణయ్ రెడ్డి కావున ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

# ఆపదలో అండగా నిలిచిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వీరబాబు

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి భరోసా

## సుకన్య సమృద్ధి ఖాతా తెరిచి మానవత్వం చాటిన వీరబాబు



**ఎటపాక, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే అసలైన తృప్తి ఉందని చింతూరు తపాలా శాఖ ఉప విభాగం ఎటపాక మండలం తోటపల్లి పరిధిలోని నల్లకుంట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎం. వీరబాబు తన చర్యలతో నిరూపించారు. నల్లకుంట గ్రామానికి చెందిన నూపా శంకర్ కుటుంబం ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వాన్ని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడింది. ఈ విషయం తెలుసుకున్న వీరబాబు వెంటనే స్పందించి, తన వంతు సాయంగా దుప్పట్లు, అవసరమైన వస్త్రాలను అందజేశారు. అంతేకాకుండా, బాధిత కుటుంబానికి చెందిన బాలికకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఖాతా తెరిపించి, మొదటి వాయిదా మొత్తాన్ని స్వయంగా జమ చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తు భద్రతకు తోడ్పడేలా ఆయన తీసుకున్న ఈ నిర్ణయం గ్రామస్తుల ప్రశంసలను అందుకుంటోంది. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వీరబాబును గన్నవరం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సి.హెచ్. శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగిగా తన విధి నిర్వర్తించడమే కాకుండా, సామాజిక స్పృహతో ముందుకు వచ్చి చేసిన ఈ సాయం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది

# బీసీ సింహా గర్జన సభ విజయవంతం చేయండి

## సిరిమామిళ్ళ నరేంద్ర బాబు



**కనిగిరి ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి :** నేడు గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా భా రత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో లక్షలాది బీసీలతో బీసీ సింహ గర్జన భారీ బహిరంగ సభ జరుగుతుందని లక్షలాదిగా ప్రజలు పాల్గొని బీసీల సత్తా చాటాలని మార్కాపురం జిల్లా భారత చైతన్య యువజన పార్టీ కన్వీనర్ సిరిమామిళ్ళ నరేంద్ర బాబు తెలిపారు. 79 సంవత్సరాలుగా రాజ్యాధికారానికి దూరంగా ఉన్న బీసీలను చైతన్య పరుస్తూ బీసీలకు చట్టసభలలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు కొనసాగించాలని బీసీ రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని మరెన్నో బీసీ సమస్యలపై సుదీర్ఘ పోరాటానికి మొదటి అడుగుగా ఈ బహిరంగ సభ జరుగుతుందని బీసీల ఆత్మ గౌరవం కొరకు బీసీ ఉద్యమ మహానుభావుల ప్రాంగణంలో లక్షలాది మంది బీసీలతో మహా బహిరంగ సభ ద్వారా బీసీల ఐకమత్యం చాటాలని పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని బీసీలు అందరూ కదం తొక్కాలని నరేంద్ర బాబు బీసీలకు పిలుపునిచ్చారు రానున్న 2029 ఎన్నికలలో బీసీలు స్వతంత్రంగా రామచంద్ర యాదవ్ నాయకత్వంలో రాజ్యాధికారంలోకి రావడానికి నడుము బిగించాలని పిలుపునిచ్చారు.

# చెత్త రహిత డిపో -- మనందరి బాధ్యత



**కనిగిరి ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి :** స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శనివారం కనిగిరి ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం ఆధ్వర్యంలో చెత్త రహిత పరిపాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత, వ్యర్థాల వర్గీకరణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాలపై వివరించారు.అనంతరం స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టి డిపో పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. చెత్త రహిత కనిగిరి మున్సిపాలిటీ లక్ష్య సాధనలో భాగంగా, చెత్త రహిత ఆర్టీసీ డిపో మన అందరి బాధ్యత అని డిపో మేనేజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, ప్రయాణికులు పాల్గొని పరిశుభ్రతకు కట్టుబడి పనిచేయాలని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## నూతన వదూవరులనుఆశీర్వదించినమాజీ ఎమేల్యేకాటసాని రామిరెడ్డి





**కోవెలకుంట్ల (బనగానపల్లె )(ప్రజా జ్యోతి పి్బ్రవరి)(యస్.భాస్కర్ రిపోర్టర్ ):** బనగానపల్లె పట్టణం జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు పాణ్యం గోపాల్ రెడ్డి గారి కుమార్తె వివాహానికి శనివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి సతీమణి కాటసాని జయమ్మ గారు ఈకార్యక్రమంలో నందవరం గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు పి.ఎల్ తులసీశ్వర్ రెడ్డి,పి.ఎల్ శివలింగారెడ్డి, ఎస్వీఆర్ విద్యా సంస్థల చైర్మన్ శనివారపు వెంకటరామిరెడ్డి, జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కైప ప్రతాపరెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి, సన్నల జనార్దన్ రెడ్డి, తిమ్మాపురం సురేష్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు

## కాబోయే వరుణ్ణి ఆశీర్వదించినవై సీ పి నాయకులు



**కోవెలకుంట్ల (బనగానపల్లె)(ప్రజా జ్వోతి పి్బ్రవరి )(యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన శ్రీ పి.వి. కుమార్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడు నందవరం శ్రీ చౌడేశ్వరి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీ సేతు రామ నాగార్జున రెడ్డి గారి వివాహ ముహూర్తం సందర్భంగా నందవరం గ్రామంలోని వారి నివాసంలోశనివారం కలిసి కాబోయే వరుణ్ణి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అవుకు గ్రామ ఉపసర్పంచ్ గౌ. శ్రీ చల్లా రఘునాథ్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గౌ. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి గారు, అవుకు గ్రామ మాజీ ఉపసర్పంచ్ వైఎస్ఆర్సిపి నాయకులు గౌ. శ్రీ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి నాయకులు గౌ. శ్రీ పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు వై సీ పి నాయకులు పాల్గోన్నారు

## రైతు సమస్యల గురించి పట్టించుకోని ప్రజాప్రతినిధులు..

–భూమా కిషోర్ రెడ్డి



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమై రెండు రోజులు గడుస్తున్నా నంద్యాల, కర్నూలు జిల్లాలలో రైతుల సమస్యలను గురించి పట్టించుకున్న ఎమ్మెల్యే లు కరువయ్యారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పక్కనున్న కడప జిల్లాలో శెనగ రైతుల సమస్యలపై ప్రజా ప్రతినిధులు గళం విప్పి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేలా కృషి చేశారని కిషోర్ రెడ్డి తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాలలో ఎందరో శనగ రైతులు ఉన్నారని వారి సమస్యలపై ఏమాత్రం అసెంబ్లీలో చర్చించలేదని కిషోర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రైతు సమస్యలపై పోరాడాలని ఆయన సూచించారు.

## నాలుగు గ్రామాల్లో అదాని సామాజిక సేవా కార్యక్రమాలు..

176 మందికి ఉచిత వైద్య పరీక్షలు





**ముత్తుకూరు ,ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి )** అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం , దొరువుల పాలెం, మిట్టపాలెం, ఈపూరు వెంకన్నపాలెం, గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు జరిగినాయి. అదేవిధంగా చలివే ంద్రం గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పిస్తూ ప్రచారం కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి సి ఎస్ ఆర్ బృందం చేపట్టింది. అదే విధంగా నాలుగు గ్రామాలకు వైద్యం అందించే విధంగా దొ రువులు పాలెం, గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాల ప్రజలకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు అపోలో హాస్పిటల్ వైద్య బృందం ద్వారా కంటి,వైద్య పరీక్షలుతో పాటు సాధారణ వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహణ సాగింది. 176 మంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసినట్లు ఫౌండేషన్ ఉన్నతాధికారులు తెలిపారు. పై సామాజిక సేవ కార్యక్రమాల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కోవెలకుంట్లలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (SASA) కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు , భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పి్బ్రవరి = 21(యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** మంత్రి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగము వలన అనర్థాలు, చెట్లు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నిర్వహించిన ర్యాలీ ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, సామాన్య ప్రజలు అనంతరం మంత్రితో కలిసి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, కూటమి నేతలు. ఈ సందర్భంగా కోవెలకుంట్లలోని స్థానికంగా ఉన్న షాపుల వారికి తడి - పొడి చెత్త డస్ట్ బిన్ లు పంపిణీ చేసిన మంత్రి షాపు యజమానులు, దుకాణాల్లో ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని కోరిన మంత్రిఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సూచనల మేరకు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ప్రతి 3 వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము

ప్రజల్లో ఈ కార్యక్రమం పై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది

మన శరీరాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మన ఇంటి నుంచే స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద ఉద్యమం ప్రారంభం కావాలి

ఆంధ్రప్రదేశ్ ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలి..

ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టం, అనారోగ్యం బారిన పడుతున్న అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

నేడు సమాజంలో ప్లాస్టిక్ కారణంగా అనేకమంది క్యాన్సర్ బారిన పడుతున్నారు

ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో చెత్త తెచ్చి డ్రైనేజీ కాలువల్లో, వీధుల్లో వేస్తున్నారు.. ఇది అనారోగ్యాలకు కారణం అవుతుంది

డ్రైనేజీల్లో చెత్త అడ్డుగా నిలబడి రోడ్ల మీదకి బురద వచ్చి చేరే పరిస్థితి నెలకొంది

చెత్త సేకరణ వాహనాలు వచ్చినప్పుడు మాత్రమే చెత్తను ఆ వాహనాల్లో విధిగా వేయాల్సిన అవసరం ఉంది

ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

## క్షేత్ర స్థాయిలో రైతులకు మెరుగైన సేవలను అందించాలి





**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 21 :** చింతకొమ్మ దిన్నె ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా. జి. శివనారాయణ రెండవ రోజు క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) నమూనా క్షేత్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన వర్మికంపోస్ట్ తయారీ కేంద్రం, పుట్టగొడుగుల పెంపక కేంద్రం, కోళ్ళు--గొర్రెలు--మేకల పెంపక కేంద్రం, ఉద్యాన పంటల ప్రదర్శన కేంద్రం, చిరుధాన్యాలకు విలువల జోడింపు కేంద్రం మరియు యంత్ర పరికరాల విభాగాలను పరిశీలించి రైతులకు ఉపయోగకరమైన పలు సలహాలు, సూచనలు చేశారు. రైతులకు అందిస్తున్న సేవలను మరింత విస్తృతంగా, సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేసి అవసరమైన మార్గదర్శకాలు అందించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. అంకయ్య కుమార్, వ్యవసాయ పరిశోధన స్థానం, ఊటుకూరు ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డా. జి. ప్రభాకర రెడ్డి, ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. యన్. క్రిష్ణప్రియ, కేవీకే శాస్త్రవేత్తలు డా. యస్. ప్రశాంతి, డా. వి. శిల్పకళ, డా. టి. మహేష్ బాబు, డా. యస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డితో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## జిన్నూరులో బాల్య వివాహల నిషేద చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు




**పాలకొల్లు..ప్రజా జ్యోతి రిపోర్టర్.కొట్టి రామం. ఫిబ్రవరి 21.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సంయుక్త ఆదేశాల మేరకు బాల్య వివాహల నిషేదచట్టం పై 100 రోజుల అవగాహన సదస్సుల్లో భాగంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిన్నూరు గ్రామంలోని ఏఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహల నిషేద చట్టం పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిధిగా కమిటీ ప్యానెల్ న్యాయవాది కర్ని యోహాను పాల్గొని బాల్య వివాహాల వలన వచ్చే అనర్ధాలను, చట్టం లోని అంశాలను బాలబాలికలకు వివరించారు. చట్టం నిర్దేశించిన వయస్సు వచ్చిన తరువాత వివాహాలు చేసుకోవాలనీ, చిన్న వయస్సులో వివాహాలు చేసుకుంటే అది చట్ట రీత్యా నేరమని అన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేసుకుంటే ఆడపిల్లలు అనారోగ్యానికి గురవుతారనీ, కొన్నిసార్లు ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చట్టం పై అవగాహన కలిగి ఉండాలనీ, ఈ విషయాలను విద్యార్థులంతా తమ తల్లి తండ్రులకు సైతం తెలియ చేయాలని అయన సూచించారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించి ఉన్నత విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. జీవితం లో స్థిరపడిన తరువాతనే పెళ్లి చేసుకోవాలన్న ఆలోచన చెయ్యాలన్నారు. ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి. హెచ్. శివ జ్యోతి, పాఠశాల ఇంచార్జ్ వి. ఎస్. ఎన్. మూర్తి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి. శ్రీనివాస్ వర్మ, సి. ఆర్. పి. కె. భారతి, మెజీషియన్ మధు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో ప్రజలు ఇంటి పన్నులు చెల్లించాలి

.కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపు




**రాజమహేంద్రవరం/తాళ్లపూడి, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలోని గ్రామపంచాయితీల పరిధిలో ఇంటి పన్నులు, పన్నేతర బకాయిలను సకాలంలో చెల్లించి గ్రామాల అభివృద్ధికి ప్రజలు భాగ స్వాములు కావాలని కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. జిల్లాలోని 342 గ్రామపంచాయితీల్లో ప్రస్తుతం ఇంటి పన్నులు, పన్నేతరముల బకాయిలు రూ.125.11 కోట్లుగా ఉన్నట్లు తెలిపారు. ఇం దులో ఇప్పటివరకు రూ.54.00 కోట్లు వసూ లైనట్లు వెల్లడించారు.మిగిలిన బకాయిలు ఉన్న వారు 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన ఆస్తి పన్నులు, గత బకాయిలను ఈ నెలాఖరులోపు చెల్లించాలని సూచించారు. ప్రజలు తమ నివాస ప్రాంతం నుంచే సులభంగా పన్నులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన స్వర్ణ పంచా యత్ పోర్టల్ ద్వారా ఫోన్‌పే లేదా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి చెల్లింపులు చేయవచ్చని తెలిపారు.నిర్దేశిత గడువులోగా పన్నులు చెల్లించని పక్షంలో సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే పన్నుల వసూళ్ల కీలకమని పేర్కొంటూ ప్రజలందరూ స్వచ్ఛందంగా బకాయిలు చెల్లించాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు

## రుద్రభూమి భవనాన్ని ధ్వంసం చేసిన ఆకతాయిలు

– వెంటనే మరమ్మతులకు ముందుకొచ్చిన దిండి వెంకటేశ్వరరావు



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 21 ::** గోకవరం మండలం,కొత్తపల్లి గ్రామంలో సూరంపాలెం ప్రాజెక్టుకు వెళ్లే దారిలో ఉన్న రుద్రభూమిలో అంతిమ సంస్కారాలకు వెళ్లే వ్యక్తులకు.. దహన సంస్కారాలు పూర్తి అయ్యేంతవరకు సేద తీరడానికి గతంలో నిర్మించిన భవనంలో ఆకతాయిలు,అల్లరి మూకలు ఆ భవనంలో చేరి మందు తాగి ఆ సీసాలు పగలగొట్టి తాగిన మైకంలో అక్కడ ఉన్న ఫ్లోర్ ని కూడా నాశనం చేయడం జరుగుచున్నది.ఈ విషయాన్ని గ్రామస్తులు టిడిపి సీనియర్ నాయకులు దిండి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకురాగా,ఆయన తక్షణం స్పందించి అక్కడికి వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితిని గమనించి,తక్షణం తన సొంత ఖర్చులతో బాగు చేయిస్తాను అని మాట ఇవ్వడంతో పాటు తక్షణం పనులు కూడా మొదలు పెట్టించడం జరిగింది అంటూ కూటమి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి మీడియాకు వివరించారు..ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముదిలి రామచంద్రరావు, కొత్తపల్లి శివాలయం మాజీ చైర్మన్ బలస ప్రకాశం,టిడిపి నాయకులు దిండి సూరిబాబు, ముత్తా శ్రీనివాస్, పువ్వుల వీధి దిండి వెంకటేష్, ముదిలి సతీష్, మల్లపురెడ్డి రాంబాబు, భవిరిశెట్టి వెంకన్న,జనసేన నాయకులు వడ్డే ఆనంద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# తాటియాకులగూడెం పంచాయితీకి చెత్త సేకరణ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..!

**ఫిబ్రవరి.. 21 (జీలుగుమిల్లి/ ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్' కార్యక్రమంలో భాగంగా పోలవరం నియోజకవర్గంలో పారిశుధ్య మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా శనివారం తాటియాకులగూడెం సచివాలయానికి ప్రభుత్వం కేటాయించిన నూతన చెత్త సేకరణ వాహనాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమక్షంలో ఆయన తండ్రి చిర్రి కృష్ణయ్య ప్రారంభించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ..

**ప్రజల భాగస్వామ్యం:** గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే కేవలం ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా, ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**ఆరోగ్యకర ఆంధ్రప్రదేశ్:** ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించడం వల్ల గ్రామాల్లో సీజనల్ వ్యాధులు దరిచేరవని, తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని




తెలిపారు.

**ప్రభుత్వ లక్ష్యం:** ప్రతి గ్రామానికి అవసరమైన వనరులను సమకూర్చుతూ, శుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు."తాటియాకులగూడెం పంచాయతీ ప్రజలు ఈ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలి. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, సచివాలయం ద్వారా నిర్వహించే



సేకరణ ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలి.

**చిర్రి బాలరాజు, పోలవరం ఎమ్మెల్యే :** గ్రామాల్లో శాశ్వత శుభ్రత నెలకొనేలా పంచాయతీ సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పంచాయతీ కార్యదర్శి, చెత్త సేకరణ సిబ్బంది, కూటమి నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**బాపట్ల ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పరిశుభ్రత అనేది ఆరోగ్యానికి మూలాధారం అని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భావన వశిష్ట పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే వ్యర్థ రహిత పాలన సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం చీరాల పట్టణంలో నిర్వహించబడింది. రైల్వే స్టేషన్ నుండి ప్రభుత్వ మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు, అధికారులు కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. వ్యర్థ రహిత పాలన అంశంపై ప్లకార్డులతో విద్యార్థులు ప్రజల్లో చైతన్యం కలిగించారు. మార్గమధ్యంలో టిఫిన్ సెంటర్లు, హోటళ్ల వద్ద పరిశుభ్రత నిబంధనలను పాటించాలని నిర్వాహకులకు ఆర్డీవో టి. చంద్రశేఖర్ సూచించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఐక్యతను ప్రతిబింబించేలా మానవహారం నిర్వహించారు. నా ఇల్లు -- నా వీధి -- నా పట్టణం పరిశుభ్రంగా ఉంచుతాను అనే ప్రతిజ్ఞను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అందరి చేత చేయించారు. ఈ సందర్భంగా ఈనెల 26వ తేదీన రేపల్లెలో నిర్వహించనున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రాలను ఆమె విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన భావన వశిష్ట, ప్రతి ఇంటి వద్ద తడి, పొడి చెత్తను వేరు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. స్వచ్ఛతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకుని ఆదర్శంగా నిలవాలని సూచించారు.చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యర్థ రహిత పాలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు.చీరాల మున్సిపాలిటీ కమిషనర్ కే. డానియల్ జోసెఫ్ మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. వాణిజ్య సంస్థలు, హోటళ్లు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపివేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పి. సుబ్బయ్య, సిపిఓ షాలేము రాజు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మాధవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఏకీకృత కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

-- ఎంపీడీవో బి. బాబురావు

**బాపట్ల ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ సంక్షేమ పథకాల అమలులో ఏకీకృత కుటుంబ సర్వే కీలక పాత్ర పోషిస్తుందని బాపట్ల ఎంపీడీవో బి. బాబురావు తెలిపారు. ఈ అత్యంత ప్రతిష్టాత్మక సర్వేను విజయవంతం చేయడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.బాపట్ల మండలంలోని పూండ్ల గ్రామంలో కొనసాగుతున్న ఏకీకృత కుటుంబ సర్వే కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీవో ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వే నిర్వహణ విధానం, నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ అంశాలను సమీక్షించారు. కుటుంబాల సమగ్ర వివరాలతో పాటు సంబంధిత ఆధార పత్రాలను కూడా యాప్‌లో సరిగా అప్‌లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయడం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని పేర్కొన్నారు.ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న పారదర్శక పాలన, సమగ్ర సంక్షేమం సాధనలో ఈ సర్వే కీలక దశగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ప్రతి కుటుంబం తమ వివరాలను నిజాయితీగా అందించాలని, అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. సర్వే ప్రక్రియ వేగవంతంగా, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల స్వర్ణ గ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు, పూండ్ల పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.



# అయోధ్య బాల రాముని పటాలను అందజేసి ఆదర్శంగా నిలిచిన గ్యాస్ పుల్లయ్య






**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలీయ సంక్షేమ సంఘం చేనేత విభాగం సహాయ కార్యదర్శి బఱ్రెంకల పుల్లయ్య (గ్యాస్ పుల్లయ్య), లక్ష్మీ దేవిల కూతురు జయశ్రీ వివాహం కడప జిల్లా జమ్మలమడుగులో జమ్మలమడుగుకు చెందిన గాజుల కృష్ణమూర్తి, లక్ష్మీల కుమారుడు లోకేష్ తో శనివారం ఘనంగా జరిగింది. అయితే గ్యాస్ పుల్లయ్య వినూత్నంగా వివాహానికి హాజరైన వారికి అయోధ్య బాల రాముని ఫోటో కుటుంబానికి ఒకటి చొప్పున అందజేశారు. వివాహంలోనూ సనాతన ధర్మానికి పెద్ద పీట వేసిన గ్యాస్ పుల్లయ్యను పలువురు అభినందిస్తున్నారు.

# రాధాస్వామి విద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం.

## కళాకారులు,కవులకు ఘన సన్మానం.



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి).:** కుందుర్పి మండల కేంద్రంలోని స్థానిక శ్రీరాధాస్వామి విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల వ్యవస్థాపకులు,కరస్పాండెంట్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం గురించి విద్యార్థులతో పాటు అనేకమంది యువకులు తెలియజేశారు.ప్రముఖ అవధాని,కవి గురువేపల్లి నరసింహులతో పాటు సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,విలువలబడి స్థాపకర్త, గాయకుడు లెనిన్ బాబులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అమ్మ ప్రేమ అన్నా,మాతృభాష అన్న వాటికున్న ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.ఈకార్యక్ర మంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ రఘువీరా,పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సుశీలరాజు,రంగనాయకులు,దిలీప్ కుమార్, హనుమంతరాయుడు,యామిని,ఉమాదేవి తేజస్విని,హరిత,ప్రతిభ మౌనిక,వీరాదేవి,కేరళ ఉపాధ్యాయులు శేనిడయల్, ప్రణీత డయల్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువులో పడి బాతులు కాపరి మృతి.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి )** ముత్తుకూరు మండలం వల్లూరు చెరువు ప్రాంతంలో బాతులు మేపుతున్న ఉప్పు మస్తాన్ అనే కాపరి మద్యం మత్తులో ప్రమాదపు శాత్తు వల్లూరు చెరువులో పడి మృతి చెందినట్లు స్థానిక పోలీస్ శాఖ ఉన్నతాధికారులు శనివారం తెలియజేశారు. మృతుడు తోటపల్లి గూడూరు మండలం సౌత్ ఆములూరు గ్రామానికి చెందిన వారని పోలీస్ శాఖ పేర్కొంది. తన తల్లి వెంకమ్మ తో కలిసి మన్యం గోపాల్ వద్ద జీవన భృతి కోసం బాతులు కాపలా కాస్తున్నారు. ఈ నేపథ్యంలో బాతులకు నీళ్లు పెట్టేందుకు చెరువులోకి వెళ్ళగా మద్యం మత్తులో ఉన్న కాపరి ఉప్పు నీటిలో బోర్లా పడి చనిపోయాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక ఎస్సై ప్రసాద్ రెడ్డి, తెలిపారు.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించండి

– స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రజలకు పిలుపు, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేసిన తామరపల్లి గ్రామస్థులు





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి , శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 21 ::**రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతి తామరపల్లి స్కూల్ నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (ససా) కార్యక్రమనికి హాజరైనా ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం అందరూ కలిసి ప్రతిజ్ఞ చేసి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ప్రజలందరు తగ్గించాలని వాటి వాడకం వలన భూమికి చాలా నష్టం వట్టిలుతుందని ప్లాస్టిక్ వాడకం ప్రజలు అందరూ తగ్గించాలని పంచాయతి కిరాణా షాపులో ప్లాస్టిక్ వాడకం తగ్గించేలా పంచాయతి అధికారులు చూడాలని అస్సలు ముందుగా ప్రతి వ్యక్తి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి తెలిపారు అనంతరం చెత్త సేకరణ షెడ్ ను పరిశీలించి తడిచెత్త పొడిచెత్త సేకరణ చేసి షెడ్ లో తీసుకోవచ్చి డంపింగ్ చేసేలా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి పంచాయతి కార్యదర్శి కామరాజు,సచివాలయ సిబ్బంది,టీచర్స్,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

# పరిశుభ్రతే ప్రగతికి సోపానంఎంపిడిఓ రామచంద్రారెడ్డి



**బ్రహ్మంగారిమఠం –ప్రజా జ్యోతి ఫిబ్రవరి 21 :** మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనం ఆరోగ్యంగా జీవించవచ్చుని ఎంపీడీవో రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.శనివారం బ్రహ్మంగారిమఠం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఎంపీడీవో రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్, శానిటేషన్, వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం తదితర వాటి పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ ,ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. పై కార్యక్రమాల్లో మండల పరిషత్ పరిపాలన అధికారి నరసయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, వెలుగు ఏపీఎం సుబ్బరాయుడు,ఉపాధి ఏపీవో హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్ , సచివాలయ, హౌసింగ్ ఉద్యోగులు, సిబ్బంది , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో గ్లోరియా ఆకస్మిక తనిఖీ

పెండింగ్ దరఖాస్తుల తక్షణ పరిష్కారానికి ఆదేశాలు -- అలసత్వంపై కఠిన చర్యలు



**బాపట్ల ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆర్డీవో గ్లోరియా ఆకస్మిక తనిఖీ నిర్వహించి కార్యాలయ పనితీరుపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ప్రజలకు అందుతున్న సేవలు, దరఖాస్తుల పరిష్కార వేగం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.తనిఖీ సందర్భంగా కార్యాలయ రికార్డులను సమగ్రంగా పరిశీలించిన ఆమె, సిబ్బంది హాజరు నమోదు విధానం, విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలకు సంబంధించిన ఫైళ్లలో అనవసర ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కంప్యూటర్ విభాగాన్ని సందర్శించి పట్టాదారు పాసుపుస్తకాలు, కుటుంబ సభ్యుల ధృవపత్రాల కోసం వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో ఉండాలని, ఫీల్డ్‌లో విచారణకు వెళ్లిన సందర్భంలో కూడా ఫోన్ ద్వారా స్పందించాలని సూచించారు.విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆర్డీవో గ్లోరియా హెచ్చరించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు.

# బాలికకు అస్వస్థత



**హోళగుంద, ఫిబ్రవరి 21,ప్రజా జ్యోతి న్యూస్–** మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి దర్గాల దర్శనానికి వచ్చిన కర్ణాటక రాష్ట్రం బీరల్లి గ్రామానికి చెందిన సరస్వతి అనే 15 సంవత్సరాల బాలిక తీవ్ర కడుపు నొప్పితో అస్వస్థతకు గురైంది.తల్లిదండ్రులు చంద్రశేఖర్,వెంకటలక్ష్మిలు చికిత్స కోసం బాలికను హుటాహుటిన మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వచ్చారు. సమయానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో స్టాఫ్ నర్స్ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ నందు బళ్ళారికి తరలించారు.

# విద్యార్థులకు తీరనున్న తాగునీటి ఎద్దడి

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తాగునీటి కోసం పైప్లైన్



**హోళగుంద, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి న్యూస్ –** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సుమారు 1800 మంది విద్యార్థులకు గత కొన్ని రోజుల నుంచి త్రాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో స్థానిక వాటర్ ఫిల్టర్ బెడ్ నుంచి పాఠశాలకు ప్రత్యేక పైప్లైన్ ఏర్పాటుకు శనివారం పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ద్వారకానాథ్,సభ్యులు సాయిబేష్ లు మాట్లాడుతూ వాటర్ ఫిల్టర్ బెడ్ నుంచి హైస్కూల్ వరకు పైప్ లైన్ ఏర్పాటుకు జెసిబితో పనులు ప్రారంభించామని, విద్యార్థుల త్రాగునీటి ఇబ్బంది దృష్ట్యా వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి సక్రమంగా త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

# మరింత ఉత్సాహంతో పని చేస్తాం

### వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వరం రెడ్డి సురేష్ కుమార్ రెడ్డి నియామకం



**రాయచోటి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సీపీ) పబ్లిక్ సిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వరం రెడ్డి సురేష్ కుమార్ రెడ్డిని నియమించారు. అలాగే రాయచోటి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులుగా డా. అబ్బవరం దొరబాబుకు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట ఎంపీ పి.వి మిథున్ రెడ్డి,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి తదితర నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సామాన్య కార్యకర్తగా ప్రారంభమైన తమ రాజకీయ ప్రస్థానానికి జిల్లా స్థాయి బాధ్యతలు లభించడం గర్వకారణమని వరం రెడ్డి సురేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, విజయానికి కృషి చేస్తామని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ



**రాయచోటి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** వంగిమళ్ళ నాగమల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన తండ్రి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి శనివారం రాయచోటి ఏరియా ఆసుపత్రిలో రోగులకు బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ చేతుల మీదుగా ఆసుపత్రిలోని జనరల్ వార్డు మహిళల వార్డు ఆపరేషన్ వార్డు తరవార్డుల్లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ రైతు సంఘం నాయకులు రంగారెడ్డి కుమారుడి నాగమల్లి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలోని పేద రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు.నాగమల్ రెడ్డి ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం రైతు సంఘం నాయకులు రంగారెడ్డి మాట్లాడుతూ అందరూ బాగుండాలి అందులో మేముండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ ముక్కోటి దేవతలు కుమారుడు నాగమల్ రెడ్డిని దీవించాలని కోరారు.

# సోషల్ మీడియా & జర్నలిజం వాడుకునే వనరు కాదు, ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

### జరిపాటివీరాంజనేయులు ప్రజా చైతన్య వేదిక



**రాయచోటి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** దేశవ్యాప్తంగా రాజకీయ వ్యవస్థలో ఒక అసహజ ధోరణి రోజురోజుకూ బలపడుతోంది. ఎన్నికల సమయంలో సోషల్ మీడియా ఉ జర్నలిస్టుల ప్రాధాన్యం అమితంగా పెరుగుతుంది. నాయకుల ప్రతి సభ, ప్రతి ప్రకటన, ప్రతి హామీ ప్రజలకు చేరేది సోషల్ మీడియా మరియు జర్నలిస్టుల ద్వారా మాత్రమే. ప్రజల్లో సానుకూల వాతావరణం కల్పించేందుకు వారు అహర్నిశలు శ్రమిస్తారు. కానీ ఎన్నికలు పూర్తయ్యాక, అధికారంలోకి వచ్చిన తరువాత అదే జర్నలిస్టులను, సోషల్ మీడియా పూర్తిగా మరచిపోవడం సాధారణంగా మారింది.ఒక రాజకీయ నాయకుడికి ప్రజలలో మంచి పేరు రావాలంటే మీడియా సహకారం తప్పనిసరి. ప్రచార యాత్రలు, అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ఇవన్నీ ప్రజలకు తెలియజేసే బాధ్యత సోషల్ మీడియా,జర్నలిస్టులపై ఉంటుంది. ప్రజల స్పందనను నాయకులకు తెలియజేయడంలో కూడా వారు కీలక పాత్ర పోషిస్తారు. అయినప్పటికీ, వారి వృత్తి భద్రత, జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై రాజకీయ నాయకుల దృష్టి చాలా అరుదుగా పడుతోంది.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే మీడియా పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. తక్కువ పారితోషికం, ప్రమాదభరిత పరిస్థితుల్లో పని చేయడం, ఎటువంటి భద్రతా హామీలు లేకపోవడం ఇవన్నీ వారి దైనందిన వాస్తవాలు. ప్రమాద బీమా, ఆరోగ్య సదుపాయాలు, పెన్షన్ వంటి అంశాలు చాలామందికి అందుబాటులో లేవు. అవసరమైనప్పుడు మాత్రమే విలువ ఇవ్వడం, మిగతా సమయాల్లో పట్టించుకోకపోవడం బాధాకరం.ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభం అని పిలవబడుతుంది. అది కేవలం ప్రచారం చేసే సాధనం కాదు; ప్రజల గొంతుక. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వంతెన. అలాంటి వృత్తిని కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. జర్నలిస్టు మీడియా మిత్రులు శత్రువు కాదు, ప్రత్యర్థి కాదు అతను ప్రజాస్వామ్యానికి భాగస్వామి.మీడియా మిత్రులకు అధికార, ప్రతిపక్షం ను ఆపాదించడం సమంజసం కాదు.ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఆత్మపరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. జర్నలిస్టుల సంక్షేమానికి స్పష్టమైన విధానాలు రూపొందించాలి. ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, వృత్తి రక్షణ చర్యలు తీసుకోవాలి. గ్రామీణ విలేకరుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. విమర్శలను శత్రుత్వంగా కాకుండా ప్రజాహిత దృష్టితో స్వీకరించాలి.జర్నలిస్టు ఒక సాధారణ వ్యక్తి కావచ్చు. కానీ అతని కలం అసాధారణ శక్తి కలిగి ఉంటుంది. ఆ కలం ప్రజల ఆశలు, బాధలు, నిజాలను వెలుగులోకి తీసుకువస్తుంది. ఆ కలాన్ని గౌరవించడం అంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ఎప్పటికీ జర్నలిస్టుల పట్ల గౌరవం, సహకారం, బాధ్యత చూపినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుంది అని జరిపిటి వీరాంజనేయులు ప్రజా చైతన్య వేదిక ద్వారా పాలకులను కోరారు.

# రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయండి

### సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**రాయచోటి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** రాయచోటి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్ చేస్తోంది.చిన్నమండెం నుండి మదనపల్లె వరకు, సంబేపల్లి నుండి పీలేరు వరకు విస్తారంగా టమోటా పండుతున్న రైతులకు గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాలు వాటిల్లుతున్నాయి. అదే విధంగా చక్రాయిపేట, వీరబల్లి ప్రాంతాలతో పాటు మొత్తం నియోజకవర్గంలో మామిడి, కందులు పండించే రైతులు కూడా గిట్టుబాటు ధరల కోసం ఆవేదన చెందుతున్నారు.అందువల్ల టమోటా ప్రాసెసింగ్ సెంటర్ను వెంటనే ఏర్పాటు చేయాలి.మామిడి, జ్యూస్ ఆధారిత పరిశ్రమ కందులు మరియు ఇతర పంటలకు కనీస మద్దతు ధర (యంఎస్పి)ప్రకటించి, ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలి. అలాగే పంటలను నిల్వ ఉంచుకునేందుకు అత్యాధునిక కోల్డ్ స్టోరేజ్ కేంద్రా లు ఏర్పాటు చేయాలి. కడప––బెంగళూరు రైల్వే లైన్, ఏర్పాటుకు కృషి చేయాలి.పీజీ సెంటర్, యునాని మెడికల్ కాలేజ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్,మున్సిపాలిటీ స్థాయి పెంపు వంటి ప్రకటనలు జరిగినప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు.అందుకు అవసరమైన నిధులు తక్షణమే కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలి.ఎర్రచందనం ఆధారిత పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి. నియోజకవర్గ పరిధిలోని పెండింగ్లో ఉన్న ప్రాజెక్టు కాలువ పనులను పూర్తి చేసి అన్ని గ్రామాలకు తాగునీరు సాగునీరు అందించాలి.అలాగే రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చెన్నముక్కపల్లి గ్రామ పంచాయతీని మున్సిపాలిటీలో విలీనం చేయాలి.ప్రభుత్వ సిహెచ్ సి కేంద్రాలలో పేదల ఆరోగ్యానికి అవసరమైన అన్ని పరికరాలు, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవాలి.అలాగే లక్కిరెడ్డిపల్లి లో నిరుపయోగం ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను ప్రజలకు ఉపయోగపడే చర్యలు తీసుకోవాలి.ఏ, గాలివీడు మండలంలో ఉన్న ఆర్టీసీ బస్టాండును ఆధునికరించి ప్రజలకుఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలి.గాలివీడులో మోడల్ స్కూల్, గిరిజన హాస్టల్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలి. కడప రాయచోటి మధ్యలో ఉన్న రామాపురంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందుతుంది ఇలాంటి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై దిష్టి పెట్టి వాటి సాధన కోసం కృషి చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు.

# కోటపాడు లో అలరించిన అద్భుతమైన కోలాట ఉత్సవం

### శివ గౌరీ గణేశ కమిటీ వారి కోలాట గజ్జల పూజ

**శిరివెళ్ళ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శివ గౌరీ గణేశ కమిటీ వారి కోలాట బృందం వారిచే శనివారం నాడు గజ్జల పూజ నిర్వహించారు.అందరినీ ఆకట్టుకునే నృత్యం కోలాటం, భక్తి ,జానపద, సినిమా పాటలు, డీజే పాటలతో ఆడుతూ పాడుతూ, కోలాటం ఆడుతూ రంగురంగుల దుస్తుల్లో మహిళలు గుండ్రంగా తిరుగుతుంటే చూసేవారికి కన్నుల పండుగ అయినట్టయింది.కడప జిల్లా, నంద్యాల జిల్లా చాలామంది అంగరంగ వైభవంగా నిర్వహించబడిన కోలాట పర్ణశాల లో భక్తి పాటలు ప్రదర్శించి, వీటివల్ల కండరాల బలాన్ని పెంచి ,ఏకాగ్రత ను పెంచుతాయి.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా కోలాటం చెక్కభజనలు లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు, కమిటీ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తిలకరించడానికి వచ్చిన గ్రామస్తులకు, ఇతర గ్రామంలో నుండి వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో గత మూడు నెలలుగా కోలాటం గురువుల చేత కోలాటం మా గ్రామంలో నేర్పించడం జరుగుతుంది. వివిధ గ్రామాలకు కూడా వెళ్లి శ్రీ గౌరీ గణేష్ కమిటీ కోలాటం నిర్వహించడం జరిగింది. మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందని అందులో భాగంగానే మూడు నెలలు పూర్తయి నాలుగో నెల జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జన వాస సమూహంలో దేవాదాయాలకు అతి సమీపంలో ఏర్పాటు చేసిన కోలాటాన్ని తిలకించేందుకు వచ్చిన వారికి పండుగలా మారిపోయిందని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ శివ గౌరీ గణేష్ కమిటీ పెద్దలు మరియు సభ్యులు మరియు కోటపాడు గ్రామస్తులు మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# కళ్యాణ మండపం టీటీడీదా – ఆకేపాటిదా

### మనుషుల సొమ్మే కాదు దేవుని సొమ్ము కాజేసే నైజం వైసీపీ నాయకులది

### దేవుడి పేరు చెప్పి భూములు ఆకేపాటి కాజేయలేదా?

### 56/1 సర్వే నెంబర్ లో ఉన్న భూమి మీకు ఎలా వచ్చింది

**రాజంపేట ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** ఆకేపాటి ఎస్టేట్లో ఉన్న కళ్యాణ మండపం టీటీ టీటీడీదా – ఆకేపాటిదా అని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు ప్రశ్నించారు.శనివారం నాడు పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనుషుల భూములనే కాకుండా దేవుడికి ఇచ్చిన భూములను కూడా కాజేసే వైసీపీ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, విమర్శించారు.అదేవిధంగా రాజంపేట ఎమ్మెల్యేగా ఉన్న ఆకేపాటి అమర్నాథరెడ్డి ఏకంగా వెంకటేశ్వర స్వామికి నామాలు పెట్టి టిడిపి నాయకుల టిడిపి నాయకుల పోరాటంతో తిరిగి తప్పు తెలుసుకుని దేవుని భూమిని తిరిగి రాసిచ్చారని,మరి దేవుని విషయంలో తప్పు చేసింది నువ్వు కాదా ఆకేపాటి అని ఆయన ప్రశ్నించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆకేపాటికి పలు ప్రశ్నలు వేశారు.సర్వేనెంబర్ 56/1 లో ఐదు ఎకరాల 60 సెంట్లు మీకు ఎలా వచ్చింది. ఆర్ఎస్ఆర్ ప్రకారం ఉన్న వ్యక్తులకు మీకు సంబంధం ఏంటి? వారి దగ్గర మీరు భూములు కొన్నారా లేక దౌర్జన్యంగా కొట్టేశారా? 2021 సంవత్సరంలో ఆభూమిని టీటీడీకి డాక్యుమెంట్ నెంబర్ 2096/21 లో రాసియ్యలేదా?,మరి టీటీడీకి రాసిచ్చిన భూమిని తిరిగి మీ భార్య పేరుతో 2023వ సంవత్సరంలో డాక్యుమెంట్ నెంబర్ 1721/23 లో ఎలా రిజిస్టర్ చేసి ఇచ్చావ్.నువ్వు దేవ దేవునికి చేసిన మోసాన్ని పసిగట్టి టిడిపి నాయకులు చేసిన పోరాటం వల్ల తిరిగి టీటీడీ పేరుతో 2025 వ సంవత్సరంలో డాక్యుమెంట్ నెంబర్ 1383/25 లో రాసియ్యలేదా? స్వయంగా ఎన్నికల అప్పుడు వీటలోనే ఆకేపాటి ఈ విషయాన్ని పొందుపరిచారు.మరి టీటీడీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం కోసం నిధులుకేటాయించిందని, అయితే నేటికీ ఆ కళ్యాణ మండపం ఆకేపాటి ఎస్టేట్ కాంపౌండ్ లోనే ఉండడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.అంతేకాకుండా అంటే టీటీడీ నిధులతో నిర్మించిన కళ్యాణ మండపము కూడా మీ కబ్జాకబంధహస్తాలలో ఇరుక్కుపోయిందని,ఇప్పటికీ అది ప్రజలకు అందుబాటులోకి రాలేదని, మరి ఆకేపాటి కాంపౌండ్ లో టిటిడి కళ్యాణమండపం ఎందుకు ఉందో తెలపాలని ఆయన ప్రశ్నించారు.కోట్ల రూపాయలతో నిర్మించిన కళ్యాణమండపం ప్రజలకు అందుబాటులో లేకుంటే మరి ఎవరి కోసం ఆ కళ్యాణ మండపం నిర్మించారని ఆయన ప్రశ్నించారు.దేవుని పేరుతో దోచుకొని తిరిగి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారనీ,ఆకేపాటి ఎలక్షన్ అఫిడవిట్ లో కూడా మీ దోపిడి స్పష్టం చేస్తున్నాయన్నారు.తప్పు చేసిన వారికి శిక్ష తప్పదనీ,దేవుని గురించి మాట్లాడే అర్హత ఆకేపాటికి గాని వైసీపీ నాయకులకు గానీ లేదని ఆయన తెలియజేశారు.ఆకేపాటి భూ దందాపై చర్యలు తప్పవనీ,వైసిపి నాయకుల భూ దందా పై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని,కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.దేవునితో రాజకీయం చేస్తే గత ఎన్నికల కంటే దారుణంగా వైసీపీ పరిస్థితి ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బనర్సయ్య నాయుడు,ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ చంద్రమౌళి,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు ,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి పట్ల వైసీపీ నేతల ప్రవర్తన దైవద్రోహం

## సుగవాసి ప్రసాద్ బాబు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు

**మదనపల్లి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** శాసనమండలిలో వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరుపై రాజంపేట పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు మరియు టీటీడీ మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు గారు,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా గారు ,బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ గారు, జనసేన రాయలసీమ కో కన్వీనర్ రామదాస్ చౌదరి గారు, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మదనపల్లిలోని పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.అపచారం – దైవద్రోహం: చరిత్రలో ఎన్నడూ లేని విధంగా శాసనమండలిలో శ్రీవారి చిత్రపటాలను రాజకీయ నిరసనలకు వాడటం అత్యంత బాధాకరం. కాళ్లకు బూట్లు వేసుకుని స్వామివారి ఫోటోలు పట్టుకోవడం హిందూ సమాజాన్ని అవమానించడమే.జగన్ సంతృప్తి కోసమేనా?: జగన్మోహన్ రెడ్డి కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ నేతలు ఇంతటి నీచానికి ఒడిగట్టారు. మీరు అసలు వెంకటేశ్వర స్వామి భక్తులేనా అని ఆయన ప్రశ్నించారు.వరుస దాడులు: కల్తీ లడ్డూ వివాదం, టీటీడీలో అన్యమతస్థుల నియామకం వంటి చర్యలతో వైసీపీ మొదటి నుంచి హిందూ ధర్మంపై, తిరుమల పవిత్రతపై దాడి చేస్తూనే ఉందని మండిపడ్డారు. చర్యలు తీసుకోవాలి: తప్పు చేసిన సభ్యులను సస్పెండ్ చేయకుండా సభను వాయిదా వేయడం దురదృష్టకరం. భక్తుల మనోభావాలను పదే పదే దెబ్బతీస్తున్న వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.రాజకీయ లబ్ధి కోసం దైవాన్ని ఆయుధంగా వాడుకోవడం మహా పాపమని, ఇలాంటి చర్యలను భక్తులు ఎప్పటికీ క్షమించరని సుగవాసి ప్రసాద్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా గారు ,బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ గారు, జనసేన రాయలసీమ కో కన్వీనర్ రామదాస్ చౌదరి గారు, రాష్ట్ర పాల ఏకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు గారు,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఉరాష్ట్ర హాజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ గారు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవరింటి శ్రీనివాసులు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామక్రిష్ణ ఆచారి,,బీజేపీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి గారు, మదనపల్లి ఎఎంసి చైర్మన్ జంగాల శివరాం గారు, యల్లంపల్లి ప్రశాంత్,పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు తలారి రాధమ్మ,టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో లక్ష్మి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు.

## వైసీపీ నాయకులకు మంచి బుద్ధి ప్రసాధించు స్వామి – టీడీపీ సీనియర్ నాయకులు.





**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి).:** నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సూచనలతో టీడీపీ సీనియర్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేవలం కల్తీ నెయ్యి విషయాన్ని పక్కదారి పట్టించేందుకు, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఆ కలియుగ ప్రత్యక్ష దైవం అయిన వెంకటేశ్వర స్వామిని అపవిత్రం చేసేలా ప్రవర్తిస్తున్నారని వారికి తగిన విధంగా బుద్ధి ఆ దేవదేవుడే కల్పించాలని మొక్కుకున్నారు.నిన్నటి రోజున శాసనమండలిలో ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను అపవిత్రం చేసిన వైసీపీ ఎమ్మెల్సీలకు మంచి బుద్ధి ప్రసాదించాలని,అదే విధంగా మన హిందువుల మనోభావాలను కించ పరిచే విధంగా ప్రవర్తించిన వైసీపీ ఎమ్మెల్సీలకు ప్రజలే తగు గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ టి.గౌతమి సోమశేఖర్,కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి,స్టేట్ వాల్మీకి డైరెక్టరీ వైపి.రమేష్. సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం

రాయలసీమకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు

చంద్రబాబు మోసపూరిత నైజాన్ని ఎండగట్టుతాం

రాయలసీమకు చంద్రబాబు చేస్తున్న కుట్రలనూ ప్రతి గడపకూ వివరిస్తాం

చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3వ బడ్జెట్ లో కూడా రైతులు, మహిళలు, ప్రజలు,అన్ని వర్గాల వారికీ వెన్నుపోటు

రాయచోటి వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

మీడియా సమావేశంలో పాల్గొని రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై ధ్వజమెత్తిన వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాధ రెడ్డి, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాధ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మదనపల్లె నియోజక వర్గ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ లు





**రాయచోటి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం రాయచోటి వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమర నాధ రెడ్డి, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాధ రెడ్డి,పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మదనపల్లె నియోజక వర్గ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ లతో కలసి ఆయన పాల్గొన్నారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో చంద్రబాబు చేతులు కలిపి రాష్ట్రానికి, రాయలసీమకు మరణశాసనం రాశారన్నారు. తన స్వార్థంకోసం, లాలూచీపడి రాయలసీమ ప్రాంతానికి వెన్నుపోటు పొడిచారన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో రహస్య ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను ఆపేశారని, ఈ విషయాన్ని రేవంత్ రెడ్డే ఆ రాష్ట్ర అసెంబ్లీలో స్వయంగా వెల్లడించారన్నారు.ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తన సొంత రాష్ట్రాన్ని ఈ రకంగా తాకట్టు పెట్టడం, రాష్ట్ర ప్రయోజాలను ఈ రకంగా తన స్వార్థంకోసం అమ్ముకోవడం బహుశా దేశ చరిత్రలో ఎక్కడాచూసి ఉండరన్నారు. చంద్రబాబు వల్లే ఆరోజు రాష్ట్రానికి ఆల్మట్టి రూపంలో ఒక శాపం వచ్చిందని, కేంద్రం కట్టాల్సిన పోలవరం ప్రాజెక్ట్ ను కాంట్రాక్ట కోసం, దోచుకోవడం కోసం,కమీషన్ల కోసం ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టి తన చేతిలోకి తీసుకున్నాడని, ఇవాళ రాయలసీమ లిఫ్టుకూడా తన స్వార్థంకోసం ఆపేశాడన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా ఇలా రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీస్తూనే ఉన్నాడని ఆయన దుయ్యబట్టారు. శ్రీశైలం నుంచి రాయలసీమకు, నెల్లూరు జిల్లాకు, ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని వెలిగొండ కు చెన్నై తాగునీటి అవసరాలకు నీళ్లు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ 854 అడుగులవరకు ఏర్పాటు చేశారని, 881 కన్నా ఎక్కువ ఎత్తులో నీరు ఉంటేనే పోతిరెడ్డి పాడు నుంచి పూర్తిస్థాయలో నీళ్లు వస్తాయన్నారు. 841 అడుగులు ఉంటే కేవలం 2వేల క్యూసెక్కులు మాత్రమే నీళ్లు తీసుకునే వీలుందని, 854 అడుగులు ఉంటే 7వేల క్యూసెక్కులు, వీలుంటుందన్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రం 787 అడుగుల నుంచే విద్యుత్ ఉత్పత్తిద్వారా నీటిని కిందకు వదిలేస్తోందని, అంతే కాక శ్రీశైలం నుంచి 800 అడుగులనుంచే నీళ్లు ఎత్తిపోసేందుకు తెలంగాణ రాష్ట్రం పలు ప్రాజెక్టులు చేపట్టిందన్నారు. పాలమూరు రంగారెడ్డి సహా డిండి, కల్వకుర్తి,(యస్ ల్ బి సి) ద్వారా ప్రాజెక్టుల ద్వారా పెద్ద ఎత్తున నీటిని తీసుకెల్లుతున్నారన్నారు. ఆరోజు అధికారంలో ఉన్న చంద్రబాబు నోరు మెదపలేదన్నారు. ఓటుకు నోటు కేసులో పూర్తిగా ఇరుక్కుపోయి, హైదరాబాద్ మీద పదేళ్లపాటు మనకు అధికారం ఉన్నాసరే పారిపోయి వచ్చి, ఇక్కడ కరకట్టలో దాక్కున్నాడు. రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగించే తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నంచేయలేదన్నారు. దీనివల్ల రాయలసీమ ప్రాంతానికి తాగునీటికి, సాగునీటికి తీవ్ర కొరతను దృష్టిలో ఉంచుకుని వైయస్. జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో వైయస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను, రాయలసీమ ప్రయోజనాలను కాపాడేందుకు వ్యూహాత్మకంగా, విప్లవాత్మకం గా నిర్ణయం తీసుకుని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మొదలు పెట్టారన్నారు. శ్రీశైలంలో 800 అడుగుల నుంచే రోజుకు 3 టీఎంసీల నీటిని తీసుకునేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను జోరుగా ముందుకు తీసుకెళ్లారన్నారు .జగన్మోహన్ రెడ్డి పేరువస్తుందని గత ప్రభుత్వంలో చంద్రబాబుగారు తెలంగాణలో ఉన్న తన టీడీపీ కార్యకర్తల ద్వారా కేసులు వేయించి అడ్డుకునే ప్రయత్నంచేశారన్నారు. అయినా సరే రాయలసీమ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టును ముందుకు కొనసాగింది ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రాజెక్టుపూర్తిగా పడకేసిందన్నారు. రాష్ట్రానికి, రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఖండిస్తున్నా మన్నారు. ఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబును ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరన్నారు.

**ఎన్నికల హామీలను నెరవేర్చడం లేదు :** రాష్ట్రంలో ఏ మాత్రం సంక్షేమ పథకాలు అందివ్వడం లేదన్నారు. పసిపిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి బడ్జెట్ లో నిధులు కేటాయించడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, అక్రమాలను ప్రశ్నించిన వారిపైనే అక్రమ కేసులు పెట్టుచున్నారన్నారు.స్వార్థ రాజకీయాల కోసం దేవుణ్ణీ చంద్రబాబు వదలడం లేదు.స్వార్థ రాజకీయాల కోసం దేవుణ్ణీ చంద్రబాబు వదలడం లేదన్నారు. వైఎస్ఆర్ సిపి హయాంలో లడ్డూలో కల్తీ జరిగిందని దుష్ప్రచారం చేసివారేఅభాసుపాలయ్యారన్నారు. 2014–2019 కాలంలోనే లడ్డూ లో కల్తీ జరిగినట్లుగా ఆధారాలు బయట పడుతున్నాయన్నారు.మార్చి 1న రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై కడపలో గ్రేటర్ రాయలసీమ స్థాయి సమావేశం మార్చి 1న కడపలో గ్రేటర్ రాయలసీమ స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పై రైతులు, ప్రజలకు అవగాహన కల్పన,రాయలసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొనడానికి ఉద్యమ కార్యాచరణ,పోరాట స్ఫూర్తిపై చర్చించడం జరుగుతుందన్నారు. రాయలసీమ ప్రాంతంలోని రైతులు, ప్రజలు, మేధావులు, యువత, విద్యార్థులు , ప్రజా సంఘాలు, పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాజుపాలెం స్వచ్ఛ రథం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ఫిబ్రవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ వినూత్న కార్యక్రమం స్వచ్ఛ రథం అని, స్వచ్ఛ రథం ఇంటింటికి తిరిగి ప్లాస్టిక్ పనికిరాని వ్యర్థలను సేకరిస్తుందని, దీని ద్వారా గ్రామాలు పట్టణాలను ప్లాస్టిక్ రహింతంగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు అర్కాటవేముల కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ఓబుళమ్మ, ఎంపీడీవో రాంనాధ్ రెడ్డి, ఎమ్మార్వో మనోహర్ రెడ్డి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కొర్రపాడు రామచంద్రారెడ్డి కృష్ణారెడ్డి గారు,సానావెంకటసుబ్బారెడ్డి, సొసైటీ ఛైర్మన్ బాషా,వెల్లాల దేవస్థాన ఛైర్మన్ నారాయణారెడ్డి,పగిడాలశ్రీకాంత్ రెడ్డి వెలువలి ప్రతాప్ రెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ ఎస్సీ కమిషన్ నెంబర్ రామాంజినమ్మ గుత్తిలో పర్యటన



**గుత్తి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలం గుత్తి మునిసిపాలిటీ పరిధిలో ఈరోజు ఏపీ ఎస్సీ కమిషన్ నెంబర్ రామాంజనేయమ్మ గుత్తి పట్టణంలోని ఆర్ఎంఐ అనంతరం బేతపల్లి గ్రామా నికి వెళ్లే బాధితులను పరామర్శించి జరిగిన విషయాలు తెలుసుకుని గుత్తి పోలీస్ స్టేషన్లో మా పైన కేసులు పెట్టడం జరిగింది మాకు న్యాయం చేయండి మేడం అంటూ నాగరాజు ఎస్సీ సెల్ కమిషన్ నెంబర్ కి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా రామాంజనమ్మ మాట్లాడుతూ ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి కేసును ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ బలపరచడానికి తన వంతు కృషి చేస్తానని ఎస్సీ ఎస్టీ కేసు పెట్టిన తర్వాత మరల బాధ్యులపై కేసు ఎలా కేసు పెడతారని దీనిపై మరల విచారణ చేయాలని ఎస్ఐ సురేష్ కు తెలియజేయడం జరిగింది

Mro పుణ్యవతి. Ri....Si. సురేష్ బీమలింగ mrps....నరసింహులు....వీర ఐ టీడీపీ మండల అధ్యక్షుడు.

# పని మనిషిగా నమ్మకంగా ఉంటూ యజమాని ఇంటికే కన్నం...


## ఫిర్యాదు అందిన మూడ్రోజుల్లోనే ఛేదించిన గుత్తి పోలీసులు





జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS గారి ఆదేశాల మేరకు, గుంతకల్ DSP A. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో వివరాలు వెల్లడించిన గుత్తి సి.ఐ రామారావు బెస్త సంధ్య, మారుతి నగర్, తాడిపత్రి రోడ్, గుత్తి టౌన్ ప్రస్తుతం అరెస్టయిన నిందితురాలు బెస్త సంధ్య ఏడాదిన్నర క్రితం లింగాల రాధా ఇంటిలో పనిమనిషిగా చేరింది. వృద్ధురాలైన ఈమె ఒంటరిగా నివసిస్తోంది. పిల్లలు హైదరాబాద్ లో ఉన్నారు. వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్నారని గమనించి, సుమారు మూడు నెలల క్రితం ఇంట్లో దాచిన మొత్తం 22 తులాల బంగారు ఆభరణాలు దొంగతనం చేసింది. హైదరాబాద్ కీ శివరాత్రి పండుగ కోసం పిల్లలు వద్దకు పోవడానికి వెళ్తూ బంగారం చోరీ అయిన విషయం తెలుసుకొని మూడ్రోజుల కిందట గుత్తి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అపహరించిన 22 తులాలలో 5 తులాలను గుత్తిలోని యూనియన్ బ్యాంక్లో తాకట్టుపెట్టి, మిగిలిన 17 తులాలను తన వద్ద దాచి పెట్టుకుంది.అరెస్టు సమయంలో నిందితురాలి నుండి 17 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన 5 తులాల బంగారం విషయమై యూనియన్ బ్యాంక్ అధికారులకు ప్రత్యేకంగా లేఖ రాసి, సంబంధిత బంగారాన్ని పోలీసులకు అప్పగించవలసిందిగా కోరడమైనది. పక్కా రాబడిన సమాచారంతో ఈరోజు గుత్తి ఇన్స్పెక్టర్ రామారావు మరియు ఎస్.ఐ సురేష్ ఉ అమీర్ ఖాన్ మరియు సిబ్బందితో వెళ్లి గుత్తి రైల్వే స్టేషన్ సమీపంలోని చిల్డ్రన్ పార్క్ వద్ద అరెస్టు చేశారు.

# భారతీయ జనతా యువమోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జిగా కొంచాడ ఎరుకునాయుడు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జిగా పొందూరు మండలం ఇల్లయ్యగారి పేట గ్రామానికి చెందిన కొంచాడ ఎరుకునాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కర రావు , జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు, సర్పంచ్ అభ్యర్థి, కండాపు శ్రీనివాసరావు ,జనసేన సీనియర్ నాయకులు ముళ్ళు హరనాద్ , జమానా అప్పలనాయుడు , తెలుగు దేశం నాయకులు కొంచాడ రమణ , కొంచాడ నారాయణ రావు , కొంచాడ కోటి, జనసేన నాయకులు కొంచాడ సిమ్మి నాయుడు, యలకల ఉమామహేశ్వరరావు, పతివాడ కన్నమునాయుడు, సుమల నీలకంఠం ,ముళ్ల రాజేష్ , కూటమి నాయకులు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం తనకి ఈ పదవి కేటాయించినందుకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన అధ్యక్షులు ఏపి.టి. కె.ఎస్.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిసిసి చంద్రమోహన్ ,బలగ శంకర భాస్కర రావు, కూటమి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణ పరిశుభ్రతకు ప్రజలందరూ కృషి చేయాలి

## – మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ పట్టణ పరిశుభ్రతకు ప్రజలందరూ కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం బద్వేల్ పురపాలక సంఘం నందు గల కోట వీధి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యతఅని “జీరో లిట్టర్ గవర్నెన్స్” కార్యక్రమం ద్వారా రోడ్లు, మార్కెట్లు, ప్రజా ప్రదేశాలు చెత్త రహితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమం లో మెప్మా సిఎంఎం కళ్యాణ్ బాబు , సిఓ ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రమణయ్య , ఇంచార్జి టిఓబీఓ నరసయ్య, ఆర్పీలు,స్కూల్ హెడ్ మాస్టర్ వెంకట రామిరెడ్డి, ఉపాధ్యాయులు,ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడాలి
శివకుమార్ నాయక్-ఛాదీదూూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇన్చార్జి శ్రీనివాస్ నాయుడు :** సాక్షి దినపత్రిక యాజమాన్యం ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ లను ఈరోజు కళ్యాణదుర్గంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకులం బాలుర రెసిడెన్షియల్ పాఠశాల నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాక్షి యాజమాన్యం వారు ఇచ్చిన మెటీరియల్ తో ఉన్నత చదువులు చదువుకోవాలని పదో తరగతి మంచి మార్కులతో ప్రతి ఒక్కరు పాస్ కావాలని విద్యార్థులకు కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మసూద్ గిరిజన సంఘం నాయకులు మల్లికార్జున నాయక్ ఛూూ రాష్ట్ర అధ్యక్షుడు, ధనుంజయ నాయక్ +ఛూూ జిల్లా అధ్యక్షుడు కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వివాహ శుభకార్యానికి హాజరైన ఉరవకోన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి

**ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** ఈరోజు శ్రీ పెన్నపుస పెద్ద వెంకట రామి రెడ్డి Ex ZPTC Yadiki State Joint Secretary YSRCP, భోగాలగట్ట గ్రామం స్పందన ఫంక్షన్ హాల్ తాడిపత్రి రోడ్డు, గుత్తి లో జరిగినది. వీరి వివాహ శుభ కార్యక్రమకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఉరవకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి ,రమణ చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

## NCC విద్యార్థులకు యూనిఫాం అందజేత



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** టీ సీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చీజజ విద్యార్థులకు గురువారం నాడు చీజజ యూనిఫాం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా SBI మేనేజర్ శ్రీ రాఘవేంద్ర, పామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శ్రీ శివ కార్తిక్ రెడ్డి హాజరయ్యారు. కార్య క్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి ప్రాముఖ్యత, ఎన్సిసి క్యాడెట్ల క్రమశిక్షణ మొదలైన విషయాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి క్యాడెట్ కు వచ్చిన 4620? తో యూనిఫామ్ తెప్పించడం జరిగిందని ఎన్సిసి యూనిట్ అధికారి రామాంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్, నాగరాజు, ఎక్స్ ఆర్మీ లక్ష్మీనారాయణ, పూర్వ విద్యార్థి షఫీ, 6 ఆంధ్రా బెటాలియన్ నుండి గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు. ధన్యవాదాలు.

## వైసీపీ పార్టీ కుటుంబ సభ్యుడు మృతి.

నివాళులు అర్పించిన - ఉమామహేశ్వర నాయుడు.



**కుందుర్పి మండలం : ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి). రిపోర్టర్ హేమంత్ కుమార్.** : కుందుర్పి మండలం అపిలేపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు మాజీ వార్డ్ మెంబర్ మాదిగ అనుమప్ప అనారోగ్య కారణాల వలన మృతి చెందగా,విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి దహన సంస్కార ఖర్చుల నిమిత్తం ఐదువేల (5000) రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప,ఎంపీపీ కమలా నాగరాజు,గ్రామ పంచాయతీ సర్పంచ్ అతావుల్లా,ఎంపీటీసీ చంద్ర,రామకృష్ణ,ఐటీ వింగ్ తాలూకా అధ్యక్షుడు మరిస్వామి,జానంపల్లి సోమశేఖర్, మందలపల్లి మాజీ,హనుమంత రాయుడు,శినప్ప,మూర్తి,తాండా తిమ్మయ్య, వన్నూరు స్వామి,తిమ్మరాజు,మందలపల్లి అడివప్ప,వడ్డే హనుమంత రాయుడు,వడ్డే ధనుంజయ,వడ్డే గంగాధర, నగేష్,దుర్గేష్,మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్ర చందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

మైదుకూరు, రాజంపేట పోలీస్ సబ్-డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ దిశా నిర్దేశం




**ఫిబ్రవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఎర్ర చందనం అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మహిళా భద్రతపై గ్రామాలు, కాలనీలు, పాఠశాలలు, కళాశాలలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశపు హాల్ లో మైదుకూరు, రాజంపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో వేరు వేరుగా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ, స్కూళ్ళు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల మహిళలు, బాలికలకు కలిగే వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా భద్రత పై గ్రామాలు, కాలనీలలో, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జి.ఎం.ఎస్.కె ల భాగస్వామ్యంతో గ్రామాలలో మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే, గస్తీ ని పెంచాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, అధిక వేగం తో వెళ్లే వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వాస్తవాలను నిర్ధారించుకుని నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గస్తీని పెంచడంతో పాటు గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. భూ వివాదాలు, ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన ఎడల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల మరియు లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపాలన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, దొంగతనాల కేసులను సమీక్షించి దర్యాప్తు త్వరితగతిన జరిగేలా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. సోషల్ మీడియా లో మహిళలు, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. చోరీలు జరగకుండా గస్తీ పెంచాలని, చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేయాలని ఆదేశించారు. శక్తి టీముల దే బీట్స్ పర్యవేక్షిస్తూ స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీస్ లు, వ్యాపార సముదాయాల వద్ద, రద్దీ ప్రాంతాలలో తప్పనిసరిగా పోలీస్ సిబ్బంది బీట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురయ్యే ప్రాంతాలలో మ్యాపింగ్ చేయించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బీట్లు నిర్వహించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా రిసెప్షనిస్ట్ ల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బి.ఎన్.ఎస్, బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాల మేరకు కేసులు విచారణ చేయాలన్నారు. దొంగతనాల నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని, వివిధ రకాలైన, వివిధ ప్రాంతాలలో జరిగే దొంగతనాలను మ్యాపింగ్ చేసి సదరు ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. ఏ.పి పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ మేరకు షాపులు, లాడ్జిలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్ మెంట్లు తదితర జన సమ్మర్థమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. సమీక్షా సమావేశాల్లో అడిషనల్ ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు,మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్, రాజంపేట ఏ.ఎస్.పి మనోజ్ రామనాథ్ హెగ్డే, మైదుకూరు, రాజంపేట సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పడకేసిన శానిటేషన్ పనులు!

గల మెత్తిన కౌన్సిలర్లు...




**ఫిబ్రవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణంలో దాదాపు గత 20 రోజుల క్రితం తొలగించిన కాలువ ఆక్రమణల విషయమై మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ గౌడ్, అధికారులను కౌన్సిల్ సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని 34 అంశాలు, టేబుల్ అజెండా లోని 2 అంశాలతో సభ ప్రారంభం కాగా, అజెండా లోని 1 వాయిదా మిగిలినవి కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కాగా అజెండా లోని 32వ అంశం కొర్రపాడు రోడ్డు లోని ఈద్గా వద్ద సిసి అప్రోచ్ రోడ్డు, తదితర పనుల కోసం 17.70 లక్షల అంచనా వ్యయంతో అజెండా లో చేర్చడం పట్ల వైస్ చైర్మన్ ఖాజామోహిద్దీన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముస్లిం కౌన్సిలర్లమంతా పరిశీలించి అక్కడ ఫ్లోరింగ్ లేదా రోడ్డు ఏర్పాటు విషయమై చర్చిస్తామని వివరించారు. కాగా కౌన్సిలర్లు ఇర్ఫాన్ బాష, గరిశపాటి లక్ష్మిదేవి మాట్లాడుతూ తమ వార్డులో కాల్వ ఆక్రమణలు తొలగించారని, కానీ అక్కడ ఏ నిర్మాణాలు చేపడతారు, ఎస్టిమేషన్ వేశారా అని ప్రశ్నించారు. కాగా అధికారులు సమాధానమిస్తూ ఇది కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, సంబంధిత అధికారుల నిర్ణయమని, ఈ విషయమై సోమవారం కమిషనర్ సమాధనమిస్తారని వివరించారు. తమ సర్వేయర్ సర్వే చేసే తొలగించారని, ప్రజల అంగీకారంతో తొలగించామని తెలిపారు. వైస్ చైర్మన్ ఖాజామోహిద్దీన్ ప్రజలు అంగీకరించిన నేపథ్యంలో నిరసన ఎందుకు తెలుపుతారని ప్రశ్నించారు. వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సోమవారం కమిషనర్ ద్వారా ఎస్టిమేషన్ వేయించి చైర్మన్ ఛాంబర్ కు చేర్చుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్, పార్కింగ్, మీట్, చేపల మార్కెట్ వేలం నిర్వహణ అంశాన్ని ఛైర్మన్ తెలిపినా ఇంతవరకు ఎందుకు అజెండా లో చేర్చలేదని వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అధికారులను ప్రశ్నించగా, అధికారులు సమాధనమిస్తూ కమిషనర్ ఆ అంశంపై పరిశీలించి రానున్న కౌన్సిల్ సమావేశంలో చేర్చుతారని తెలిపారు. కౌన్సిలర్ జిలానీ మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలో వున్న నేపథ్యంలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని, దీంతో పాటు షీల్డ్ ను ఎత్తే సమయంలో బ్లీచింగ్ చేయాలని కోరారు. అదేవిధంగా టూటౌన్ బైపాస్ లో టాయిలెట్స్ నిర్మాణానికి టెండర్లు ఎప్పుడు పిలుస్తారని ప్రశ్నించగా అధికారులు మరో వారంలో పిలుస్తామని తెలిపారు.

# అక్షర సేద్యానికి ఆత్మీయ విరాళాన్ని అందించిన - ఆశావర్కర్ అనితమ్మ.

మాకొడి పాఠశాల అభివృద్ధికై తన వంతుగా
10,000/- ఆర్థిక సాయం.




**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి).** శెట్టూరు మండల పరిధిలోని మాకోడికి గ్రామంలో పాఠశాల అభివృద్ధికై ఎంతోమంది దాతలు ఒక్కొక్కరిగా మేమున్నామంటూ ముందుకొచ్చారు,అలాగే ?సమాజంలో మార్పు రావాలంటే ఎవరో రావాలి,ఏదో చేయాలి అని ఎదురు చూడకుండా నేనున్నాను అంటూ ముందుకు వచ్చారు.ఆశా వర్కర్ అనితమ్మ మాకొడి ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఆమె తన నెల జీతాన్ని రూ.10,000/- రూపాయలను విరాళంగా ప్రకటించి తమ ఉదారతను ఛఘాతుకున్నారు.ఆమె చూపిన గొప్ప మనసు ?సాధారణంగా ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో ఎంతో కష్టపడి పనిచేస్తుంటారు.వారికి వచ్చే అతికొద్ది గౌరవ వేతనంతోనే ఇల్లు గడవడం కష్టం.అలాంటి పరిస్థితుల్లో కూడా,అక్షరాలు నేర్పే దేవాలయం అయినటువంటి (బడి) బాగుంటేనే ఊరి పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ఆమె గట్టిగా నమ్మారు.సంపాదన అందరూ చేస్తారు,కానీ సమాజం కోసం తనకున్న కొద్దిపాటి ఆదాయంలో నుంచే వెచ్చించే గుణం కొందరికే ఉంటుంది.అనితమ్మ గారు ఆ కొద్దిమందిలో ఒకరయ్యారు.ఈ క్రమంలో ఈ విరాళం ప్రత్యేకత ?ప్రభుత్వ పాఠశాలపై తమకు ఉన్న మమకారం,ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం చేసే సాయంతో పాటు,ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలని ఆమె నిరూపించారు.మరియు ఒక సామాన్య మహిళ ఇంత పెద్ద మనసు చేసుకుంటే,ఉన్నత స్థితిలో ఉన్నవారు ఇంకెంత సాయం చేయగలరనే ఆలోచన అందరిలో స్ఫూర్తిదాయకంగా నిలిచింది.తమ సాయం భావితరాల కోసం ఈ విరాళం కేవలం డబ్బు కాదు,విద్యార్థుల పట్ల ఆమెకున్న ప్రేమాభిమానం.ధనం ఉన్నవారు కోట్లు విరాళం ఇవ్వడం చూసి ఉంటాం,కానీ తన కష్టాన్ని విరాళంగా ఇచ్చే ఇలాంటి వారు అరుదు.అనితమ్మ గారి నిస్వార్థ సేవకు,వితరణ మాకొడి గ్రామ ప్రజలకే కాకుండా చుట్టుపక్కల గ్రామాలన్నింటికీ ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చింది.?అక్షర సేద్యంలో పాలుపంచుకున్న అనితమ్మ గారికి మనందరి తరపున మరియు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరతో కందులు సెనగలు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం



**ఫిబ్రవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏపీ మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఎకరాకు 10 క్వింటాలు రోజుకు ఒక రైతుకు ప్రతి రోజు 40 క్వింటాలు గవర్నమెంట్ కొనుగోలు చేస్తుందని తెలిపారు. దిగుబడికి తగ్గట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం క్వింటా శనగకు 5875, మినుములకు 7800, కందికి 8000, పెసలకు 8768 రూపాయలు ప్రకటించిందని వివరించారు. ప్రొద్దుటూరు, రాజుపాలెం రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, ఏపీ మార్క్ ఫెడ్ కడప జిల్లా ఎండి పరిమళ జ్యోతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ, వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్, ఏడి అనిత, ఏఓలు వరహరి, శివరామకృష్ణారెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, కె. సి. కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్యల గురివి రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రత్నరాజు, శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి, లింగాపురం ఏజీఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రొద్దుటూరు, రాజుపాలెం రైతులు పాల్గొన్నారు.

# భూలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు

### సీఐ బాల సురేష్ బాబు, ఎస్ఐ వి.క్రాంత్ కుమార్.



**ఫిబ్రవరి.. 21(?జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భూలక్ష్మి అమ్మవారిని పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు.

**ఘన స్వాగతం – ప్రత్యేక పూజలు :** ఆలయానికి విచ్చేసిన డీఎస్పీకి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జఠావల్లభుల త్రినాధ మూర్తి శర్మ, జఠావల్లభుల రవికుమార్ శర్మల ఆధ్వర్యంలో డీఎస్పీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు పలికి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ మర్యాదలతో కమిటీ వారు ఆయనను ఘనంగా సత్కరించారు.

**శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి:** ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..

**మహిమగల తల్లి:** శ్రీ భూలక్ష్మి అమ్మవారు ఎంతో మహిమగలవారని, భక్తితో కొలిచే భక్తుల కోరికలు నెరవేరుతాయని పేర్కొన్నారు.

**జాగ్రత్తలు:** ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేలా దిగా తరలివచ్చే భక్తులు అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకుని ప్రశాంతంగా తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంట సీఐ బాల సురేష్ బాబు, ఎస్ఐ వి.క్రాంత్ కుమార్, పోలీసు సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హాస్టల్ స్థలములోనే కొత్త హాస్టల్ భవనాన్ని నిర్మించాలి

### -విద్యార్థి యువజన ప్రజాసంఘాలు



**బుట్టాయగూడెం ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):–** గిరిజన బాలుర వసతి గృహ స్థలములో వ్యాపార భవనాలు నిర్మించకుండా వసతి గృహన్నే నిర్మించాలనిశనివారం బుట్టాయగూడెంలో విద్యార్థి,యువజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర నాయకులు ఈ భూషణం మాట్లాడుతూ బుట్టాయిగూడెం మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాయ్స్ హాస్టల్ కు నూతన భవనాలు నిర్మించాలని పోరాటం చేస్తే ఫలితంగా ప్రభుత్వం రెండు కోట్ల 75 లక్షల రూపాయలు మంజూరు చేసిందని చెప్పారు. హాస్టల్ స్థలంలో కొత్త హాస్టల్ భవనాలు నిర్మిస్తారని అందరూ ఆశించారని కానీ నేడు ఐటిడిఎ అధికారులు ఆ స్థలంలో వ్యాపార భవనాలు నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గిరిజన విద్యార్థులకు కళాశాలలకు నాలుగు కిలోమీటర్లు దూరంలో ఉన్న టీచర్స్ కాలనీ దగ్గర హాస్టల్ నిర్మిస్తామని చెప్పడం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడానికే అని ఆయన విమర్శించారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డిమాండ్ చేశారు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కాకి నానీ మాట్లాడుతూ హాస్టల్ గురించి ఎన్ని ధర్నాలు చేస్తున్నా స్థానిక గిరిజన ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని విమర్శించారు. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ హాస్టల్ స్థలంలో హాస్టల్ నిర్మించకపోతే గిరిజన విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అందుగుల ప్రాన్సిస్,న్యాయవాది భాష శ్యాంబాబు,పివైఎల్ నాయకులు కెచ్చల పోతురెడ్డి, కరకాల ప్రతాప్,కోర్స దానియేలు, మాడే మనోజ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ముత్తుకూరు గ్రామంలో రాగి చిరు సంచుల ప్రదర్శనను పరిశీలించిన డా. జి. శివనారాయణ



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జనవరి 21 :** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం డైరెక్టర్ డా. జి. శివనారాయణ కడప జిల్లా ఏరువాక కేంద్రం (DAATTC) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాగి ప్రయోగ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ముత్తుకూరు గ్రామం, వేంపల్లి మండలంలో రైతు టి. గంగిరెడ్డి పొలంలో ఏర్పాటు చేసిన రాగి చిరు సంచుల ప్రదర్శనను ఆయన పరిశీలించారు. ఇందులో పీపీఆర్–1096 రకాన్ని వకుల రకంతో, అలాగే పీపీఆర్–1216 రకాన్ని తిరుమల రకంతో పోల్చుతూ నిర్వహించిన ప్రదర్శనపై సమగ్రంగా అవగాహన పొందారు. డా. శివనారాయణ రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, రాగి పంటలో మెరుగైన రకాల వినియోగం ద్వారా దిగుబడులను పెంచుకునే మార్గాలపై అవగాహన కల్పించారు. కొత్త రకాల స్వీకరణ వల్ల రైతులు పొందే ఆర్థిక, సాగు ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాట్ట్ కేంద్రం సమన్వయకర్త డా. ఎన్. కృష్ణ ప్రియ పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. రైతులు కూడా చురుకుగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

# ఆర్టీసీ బస్సులో బంగారు అపహరణ!




**ఫిబ్రవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నుంచి కోగటం మీదుగా కడప కు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో చోరీ. 15 తులాల బంగారు అపహరించిన దుండగులు. శ్రీదేవి అనే మహిళ కమలాపురం నుంచి ఎక్కి పాపాగ్ని నది వద్ద ఆధార్ కార్డు బ్యాగులోంచి తీసి కండక్టర్ కు చూపిస్తుండగా బంగారు అపహరణ. లబోదిబోమంటున్న బాధితురాలు శ్రీదేవి. వెంటనే బస్సు ప్రయాణకులతో వెనక్కి తిప్పి కమలాపురం స్టేషన్ కు తరలించిన ఆర్టీసీ డ్రైవర్. బస్సులోని ప్రయాణికులను బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు. ఒక్కసారిగా 15 తులాల బంగారు చోరీ కావడంతో లబోదిబోమంటున్న బాధితురాలు శ్రీదేవి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి:డాక్టర్ గ్రంధి నాగ వెంకటేష్




**గుంతకల్లు ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ 10నేత డాక్టర్ గ్రంధి నాగ వెంకటేష్ ప్రజలకు తెలిపారు. శనివారం పట్టణంలోని రెండవ వార్డు నందు గల పకీరప్ప కాలనీ లో శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మరియు పట్టణ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి సూచన లతో సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ గ్రంధి నాగ వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షుడు ముక్కన్నగారి గుణశేఖర్ అధ్యక్షత వహించి నాడు. దాదాపు 250 మందికి షుగర్ మరియు బిపి లాంటి పరీక్షలు చేసి ఉచితంగా దాదా పు 10 రోజులకు సరిపడా మందులను ఇచ్చారు. డాక్టర్ జి ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ దాదాపు గుంతకల్లు పట్టణం లోని ప్రతి వార్డు నందు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తు న్నట్లు మరియు వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కొని ఆరోగ్యాలను పరిరక్షించు కోవాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంవత్సరంలో రెండుసార్లు షుగర్ మరియు బిపి లాంటి పరీక్షలు తప్పకుండా చేయిం చుకోవాలని సూచించారు. గుణశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాలను చేస్తున్న సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ వారిని ఘనంగా సన్మా నించారు. నారా లోకేష్ అభి మాన సంఘం జాతీయ అధ్య క్షుడు ఆనంద్ రెడ్డి మాట్లాడు తూ గుంతకల్లు ప్రజలకు సాయి కృష్ణ నర్సింగ్ అమ్మ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో టిడిపి వార్డు ఇన్చార్జి ముక్కన్నగారి సాయి ప్రసాద్, శ్రీ కోదండరామస్వామి దేవ స్థానం చైర్మన్ నాగేంద్రనాథ్, టిడిపి నాయకులు రామ్మో హన్, మహేష్, మెహమోన, సావిత్రి,సరస్వతి, పట్టణ టిడిపి సీనియర్ నాయకులు దబ్బర నారాయణ, కదిరప్ప, డాక్టర్ తేజ, ఆసుపత్రి సిబ్బంది మరియు స్థానిక టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై విస్తృత అవగాహన అవసరం: ఆర్డీవో శ్రీనివాస్



**గుంతకల్లు ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** శనివారం ఆర్డీవో కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సలహా సమీక్షా సమావేశం ఆర్డిఓ ఏబివిఎస్ బి శ్రీనివాస్ అధ్యక్షతన డివిజన్ స్థాయి కమిటీ సలహా సంఘం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్రములను ఎప్పటిక ప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. డికాయి ఆపరే షన్లు క్రమం తప్పకుండా చేయాలి మరియు ఆడ పిల్లల నిష్పత్తి తక్కు వగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంత ప్రజలలో అవగాహనా కార్యక్రమములు నిర్వహించా లని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రములను ఆకస్మికంగా తనిఖీలు చేసి వారి కేంద్రంలో ఉన్న రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని పి.సి.పి. ఎన్. డి.టి. చట్టం 1994 మరియు నిబంధనలు, క్రింద స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు కఠిన చర్యలు తీసుకుంటానని తెలి పారు. డిపిఎమ్ఓ డాక్టర్స్ శ్రీనివాస్ మాట్లాడుతూ అవగా హన కార్యక్రమం విస్తృతంగా చేయాలని గ్రామ స్థాయిలో ఆడపిల్లలు గల తల్లిదండ్రు లను ఇద్దరికీ అవగాహన చేయాలని తెలిపారు. ఐసిడి ఎస్ పిడి అరుణకుమారి మాట్లాడుతూ స్కూల్ డ్రపౌట్స్ రాపోర్ట్స్ పిల్లల మీద దృష్టి సారించాలని అలాగే యుక్త వయసు పిల్ల లకు బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేడియాలజిస్ట్ డాక్టర్ పవన్, గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్,డాక్టర్ అరుణ, సిడిపిఓ లు ఉరవకొం డ శ్రీదేవి, గుత్తి ఎల్లమ్మ, తాడి పత్రి సజిద బేగం, అంగన్వాడి సూపర్వైజర్లు, మున్సిపల్ కార్యాలయం నుండి మోహన్, మెప్మా, డిప్యూటీ హాల్ ఎద్యు కేషన్ ఆఫీసర్ సత్యనారాయ ణ, వేణుగోపాల్ మహిళా పోలీస్ పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ మెడికల్ డిగ్రీ పట్టా పొందిన - మల్లాపూరం గ్రామావాసి జశ్వశ్రీ.

### కూతురి విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న - టీడీపీ మాజీ మండల కన్వీనర్ డీకే.రామాంజినేయులు.




**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి). :** కళ్యాణదుర్గం మండలం మల్లాపురం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ మండల కన్వీనర్ డీకే.రామాంజినేయులు ముద్దుల కుమార్తె జశ్వశ్రీ దిగ్విజయంగా వైద్య కోర్సు పూర్తి చేయడంతో ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,మా కుటుంబంలో నేడు పండగ వాతావరణం నెలకొంది. ఎన్నో ఏళ్ల కష్టం,మరెన్నో రాత్రుల నిద్రలేని శ్రమ వెరసి,మా కూతురు జశ్వశ్రీ తన ఎంబీబీఎస్ విద్యను కష్టపడి విజయవంతంగా పూర్తి చేసినందుకు,నిన్న సాయంత్రం కాలేజీలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే పట్టభద్రుల ఉత్సవం వేడుకల్లో ఆమె తన మెడికల్ డిగ్రీని అందుకుంది. ఈ క్రమంలో గర్వించదగ్గ క్షణాలు,తెల్ల కోటు వేసుకుని,మెడలో స్టెతస్కోప్‌తో వేదికపై జశ్వశ్రీ డిగ్రీ అందుకుంటుంటే మా కళ్లు ఆనందంతో నిండిపోయాయి. ఒక సామాన్యుడికి ప్రాణదానం చేసే గొప్ప వృత్తిలోకి అడుగుపెడుతున్న నా కూతురి ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. వైద్యుడనేవాడు సమాజానికి దేవుడితో సమానం. ఆ సేవలో జశ్వశ్రీ అంకితభావంతో ముందుకు సాగాలని కకోరుకుంటున్నామని తండ్రి డీకే.రామాంజినేయులు తెలిపారు. ఈ ప్రయాణంలో ఆమెకు అండగా నిలిచిన గురువులకు,ప్రోత్సహించిన స్నేహితులకు మరియు నిరంతరం వెన్నంటి ఉన్న కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు. జశ్వశ్రీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,పేద ప్రజలకు అండగా నిలిచే గొప్ప డాక్టర్ గా పేరు తెచ్చుకోవాలని మనసారా ఆకాంక్షిస్తున్నాము. జశ్వశ్రీ విజయం పట్ల కుటుంబ సభ్యులు తోటి మిత్రులు సంతోషాలు వెరజల్లయి.

# పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

### ఎస్.కే.పి డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం




**గుంతకల్లు ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** శనివారం స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర– 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్, ఏ. రవి శంకర్ శర్మ హాజరై విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యా ర్థులు తమ దైనందిన జీవితం లో పరిశుభ్రతను పాటిస్తూ అలాగే పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకుంటూ కళాశాల ను కూడా పరిశుభ్రముగా ఉంచా లని తెలియడం జరిగింది. కళాశాల ఎన్ ఎస్ ఎస్ కోఆర్డి నేటర్ ఎన్. నారాయణ, మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ చెత్తను తడి , పొడి, ప్లాస్టిక్ మరియు ఎలక్ట్రానిక్ అను నాలుగు భాగాలుగా విభజించి నిర్వహించి ఆయా స్థానిక ప్రభుత్వ సంస్థలకు అందజే యాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వచ్ఛం ద ప్రతిజ్ఞను చేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యువేసి కోఆర్డినేటర్ శ్రీమతి జమీల బీబీ, చరిత్ర అధ్యాప కులు,డా. కె. గోపి నాయక్, డా. సి బాలకృష్ణ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

# సిసి రోడ్డు నిర్మాణం భూమి పూజ చేసిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని నాగసముద్రం గ్రామంలో పల్లె పండుగ 2.0 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో అభివృ ద్ధిలో భాగంగా 30 లక్షల రూపాయలు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవదాస్ మండల కన్వీనర్ రామన్న చౌదరి, జెడ్పిటిసి కదిరప్ప, గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుద్రంపల్లి గ్రామంలో తీవ్ర విషాదం.



**కుందుర్పి మండలం : ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి),రిపోర్టర్ హేమంత్ కుమార్. :** కుందిర్పి మండల పరిధిలోని ఎనుముల దొడ్డి పంచాయతీ రుద్రంపల్లి గ్రామానికి చెందిన " కురుబ ప్రకాశ్ " (తండ్రి కురుబ నాగన్న, భార్య నందిని ) ఈరోజు ఉదయం రోజూ వారీగా కూలి పనులకు వెళ్తూ,పని చేస్తుం డగానే కుప్పకూలి మరణించడం జరిగి ంది .ప్రకాశ్ హఠాత్మరణం పట్ల కుటుంబ సభ్యు లు,తోటి మిత్రులు,గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ క్రమంలో యువకుడి ప్రకాశ్ కు రెండున్నర సంవత్సరాల క్రితమే వివాహం అయ్యి, ప్రస్తుతం నాలుగు నెలల బాబు, దీనిపట్ల కుటుంబీకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యి,కుటుంబం మొత్తం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## స్వచ్ఛంద సేవకు జాతీయ స్థాయి గుర్తింపు

-- బంటనహల్ హనుమంతు కి 'స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డు--2026




**గుంతకల్లు ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణానికి చెందిన ప్రాణదాత సేవా సమితి సభ్యుడు బంటనహల్ హనుమంతు కి మరో ప్రతిష్టా త్మక అవార్డు పొందారు. ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరుతో ప్రదానం చేసే ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అవార్డు--2026 కు బంటనహల్ హనుమంతు ఎంపిక కావడం విశేషం. ఈ అవార్డును వాజ్‌పేయి అద్వాని సేవా సంస్థ ఆధ్వర్యంలో, సంస్థ నేత పాలకొలను పీరారెడ్డి మార్గదర్శకత్వంలో ఆన్‌లైన్ వేదికగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ ––"మేము చేస్తున్న సేవలను గుర్తించి, స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరుతో అవార్డు అందించడం నాకు ఎంతో గర్వంగా, ఆనం దంగా ఉంది. ఈ ప్రోత్సాహం మా సేవలను మరింత విస్తరిం చేందుకు ప్రేరణగా నిలుస్తుంది" అని తెలిపారు. అవార్డు ప్రదా నానికి సహకరించిన సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డి కి, అలాగే ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.ఎస్. నారాయణరెడ్డి కి బంటనహాల్ హనుమంతు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం 12వ మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాముల వారి పట్టాభిషేక మహోత్సవం

24, 25 తేదీలలో మఠం ప్రాంగణంలో మఠాధిపతి దంపతులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు!



**ఫిబ్రవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : 26వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 1.30 గం. మధ్యలో స్వర్ణ కిరీట ధారణతో మఠాధిపతి సింహాసనం అధిష్టించే ఆధ్యాత్మిక కార్యక్రమం. నిర్ణయించిన ముగ్గురు ఆధ్యాత్మికవేత్తలతో కిరీట ధారణ.

గణపతి మండపం ముందు ఏర్పాటు చేయనున్న వేదికపై సింహాసన సమయంలో తదుపరి పల్లకిలో మహాద్వారం దగ్గరకు విచ్చేసి భక్తులకు శిష్యులకు జనులకు మఠాధిపతి దర్శనం. ఈ సమయంలో మఠాధిపతితో కరచాలనం కానీ ఫోటోలు కానీ మఠాధిపతి ప్రతి నమస్కారం కానీ ఉండవు. ఈ కార్యక్రమం పూర్తి ఆధ్యాత్మిక పద్ధతిలో అనగా వైదిక ఆగమ శాస్త్ర పద్ధతిలో జరుగును. మధ్యాహ్నం 3 గం తర్వాత ఆధ్యాత్మికవేత్తలు, వివిధ రంగాల్లో ప్రముఖులు, మఠాధిపతి కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు, ఆత్మీయులతో కళ్యాణ మండపంలో ఆధ్యాత్మిక సమావేశం. మఠం ఆధ్వర్యంలో 5 అన్నదాన ప్రసాద కార్యక్రమ ఏర్పాట్లు సహా వివిధ అన్నదాన సత్రములలో భోజన ఏర్పాట్లు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు శిష్యులకు ప్రముఖులకు వసతి సౌకర్యం. సావిత్రమ్మ ఆశ్రమం వెనుక, అయ్యప్ప నగర్ లో వాహన పార్కింగ్ సౌకర్యం. ఎండ వేడిమికి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు నీటి మజ్జిగ సరఫరా ఏర్పాట్లు చేశారు. గతంలో ఒకటి రెండు తరాలు చూడని అరుదైన ఈ పట్టాభిషేక పూర్తి ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు శిష్యులు జనులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలియజేశారు.

## బాలిక మిస్సింగ్ కేసును చేదించిన ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం



**కాకినాడ జిల్లా : ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** మండల కేంద్రమైన ప్రత్తిపాడు చెందిన బాలిక మిస్ కావడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బి ఎస్ అప్పారావు పర్యవేక్షణలో ఆధునిక టెక్నాలజీనీ ఉపయోగించి 8 గంటలు లో కేసును చేదించిన ఎస్సై లక్ష్మీకాంతం ఈ మిస్సింగ్ కేసును ప్రత్యేక చొరవతో చేదించిన ఎస్సై ఎస్ లక్ష్మికాంతంను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు. దీంతో బాలికను తల్లిదండ్రులు కు అప్పగించడంతో వాళ్లు కూడా ఆనంద వ్యక్తం చేశారు

## వైసీపీ నాయకులు యద్దారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ పట్టణం సురేంద్ర నగర్ లో బూత్ కమిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ యద్దా రెడ్డి నివాసం వద్ద ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధా హాజరయ్యారు. వైసిపి నాయకులు యద్దారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొని కేక్ కటింగ్ చేసి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గురు మోహన్, సగర రాష్ట్ర అధ్యక్షుడు బంగారు శీనయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ స్వామి, 32 వ వార్డు కౌన్సిలర్ బండి చెన్నయ్య, రాష్ట్ర కార్యదర్శి పెద్ద పోల్ రెడ్డి, జడ్పిటిసి పోల్ రెడ్డి, ఎంపీపీ బోడపాడు రామ సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉండే తన కార్యాలయంలో ఎమ్మె ల్సీ డీసీ గోవిందరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ వేడుకలకు వైసీపీ నాయకులు కార్యక ర్తలు అభిమానులు భారీగా పాల్గొని కేక్ కటింగ్ చేసి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

### గనన్న ఇంటి నిర్మాణానికి 35 వేల నుంచి లక్ష రూపాయల వరకువసూలు చేసిన డబ్బులు తిరిగి లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలి సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా!



**ఫిబ్రవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో దాదాపుగా 17 వేల మందికి రూరల్ ప్రాంతంలో 9 వేల మందికి మొత్తం 26 వేల మందికిజగనన్న ఇంటి స్థలం సెంటు ఇవ్వడం జరిగింది.

అయితే ఆ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులు లక్షా ఎనభై వేలు కాకుండా అవి సరిపోవు అని కొందరు కాంట్రాక్టర్లు మీ ఇల్లు మేము నిర్మిస్తామని చెప్పడంతో అందుకు అప్పులు చేసి 35 వేల నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేసుకొని ఇల్లు నిర్మించకుండా చేతులెత్తేశారు. బాడుగ ఇండ్లలో నెల తిరిగేసరికి వేల రూపాయలు బాడుగలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నాము. కూలి నాలి పని చేసుకునే పేదవారి వద్ద నుంచి ఈ రకంగా కొందరు ఇల్లు నిర్మించకుండా వసూలు చేసుకోవడం మంచి పద్ధతి కాదని వెంటనే వారికి ఇల్లు నిర్మించి ఇస్తారా లేకపోతే వారి వద్ద నుంచి తీసుకున్న డబ్బులకు వడ్డీతో కలిపి ఇస్తారా? ఇల్లు పూర్తి చేయకుండాడబ్బులు వసూలు చేసిన కాంట్రాక్టర్లు తేల్చుకోవాలని అన్నారు ఇప్పటికైనా ఈరోజు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వము ఇంటి స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు జగనన్న ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి వారిని ఆదుకోవాలని అన్నారు సొంత ఇంటి స్థలం లేని వారికి మున్సిపాలిటీలో రెండు రెండు సెంట్లు రూరల్ ప్రాంతంలో మూడు సెంట్లు ఇల్లు నిర్మించుకునే దానికిఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం చెప్పిన విధంగా ఇచ్చి పేదలను ఆదుకోవాలని సిపిఎం పార్టీగా కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము మేము కట్టిన డబ్బులు తిరిగి ఇచ్చేవరకు లేనిపక్షంలో ఇల్లు నిర్మించే వరకు ఆందోళన కొనసాగిస్తామని అధికారులు వెంటనే డబ్బులు వసూలు చేసిన వారితో పైన తెలిపిన పనులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో సిపిఎం పట్టణకమిటీ సభ్యులు ఎస్ ముంతాజ్ బేగం బాలసుబ్బయ్య డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్ వెంకటసుబ్బమ్మ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మా ణమే లక్ష్యం.





-- ఎమ్మెల్యే సత్యప్రభ

**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా చెప్పారు.శనివారం ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను సందర్శించి ఆసుపత్రిలోని శుభ్రత ప్రమాణాలు,పరిశుభ్రతపై నేరుగా రోగులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాణ్యమైన వైద్యం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అనంతరం ఆసుపత్రిలోని వ్యర్థాల నిర్వహణ విధానాలను పారిశుధ్య కార్మికుల సిబ్బందిని అడిగి తెలుసుకుని బయోమెడికల్ వేరు చేయడం (సిగ్రిగేషన్) విధానాన్ని సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఖాదీ బోర్డ్ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,ఆసుపత్రి వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని, బొల్లు వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు యాళ్ళ జగదీష్,యాళ్ళ విశ్వేశ్వరరావు,ఇళ్ల అప్పారావు, మంతెన శ్రీను, యర్రవతుల గోవింద నాయుడు, వైద్యాధికారులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 320 తాబేళ్లు స్వాధీనం -- ఇద్దరు అరెస్టు





**కాకినాడ జిల్లా : ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** తాబేళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు 21.02.2026 తెల్లవారుజామున కాకినాడ డివిజన్ యేలేశ్వరం రేంజ్ సిబ్బంది కిర్లంపూడి మండలం, కృష్ణవరం టోల్ ప్లాజా (ఎన్‌హెచ్–16) వద్ద పహారా నిర్వహించారు.సుమారు ఉదయం 2:45 గంటల సమయంలో ఔదీ51జ3022 నమోదు సంఖ్య కలిగిన మహీంద్రా బోలెరో పికప్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, 28 సంచుల్లో 320 జీవించి ఉన్న తాబేళ్లు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తాబేళ్లను డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం ప్రాంతంలో లోడ్ చేసి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కొల్కతాకు తరలిస్తున్నట్లు వెల్లడైంది.వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 (2022 సవరణ) ప్రకారం సంబంధిత సెక్షన్ల కింద ణూ= చీశీ. 159/2025–26గా అటవీ కేసు నమోదు చేయబడింది. మేజిస్ట్రేట్ అనుమతి పొందిన తరువాత 320 జీవ తాబేళ్లను సురక్షితంగా విడుదల చేయడం జరిగింది.వన్యప్రాణులను వేటాడటం, కలిగి ఉండటం, రవాణా చేయడం మరియు వ్యాపారం చేయడం వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం తీవ్రమైన నేరం. నేరస్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి.దర్యాప్తు కొనసాగుతోంది.

## నేడు శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు భారీ ఏర్పాట్లు.

–ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం.



**కాకినాడ జిల్లా :ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో ఉన్న అనిల్ పార్కింగ్ టైల్స్ వద్ద అధినేత సేనాపతి కన్నబాబు, విజయ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా సేనాపతి కన్నబాబు మాట్లాడుతూ కోర్కెలు తీర్చే కల్ప వల్లిగా ప్రసిద్ధిగాంచిన సత్తెమ్మ తల్లి అమ్మవారిని నిత్యం పూజించడం ఆనాయితీగా వస్తుం దన్నారు. దీనిలో భాగంగా వేప చెట్టు వద్ద ఉన్న అమ్మవారికి ఆలయాన్ని నిర్మించడమేకాకుండా ఆదివారం 11:54 నిమిషాలకు సత్తమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని అనిల్ పార్కింగ్ టైల్స్ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చి శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఈ సందర్భంగా సేనాపతి కన్నబాబు భక్తులను కోరారు.



## ఆ 10 జంటలు వీళ్లేనా?

# బిగ్‌బాస్ తరహాలో కొత్త రియాలిటీ షో..

రియాలిటీ షోలంటే జనాలకు భలే ఇష్టం. రీల్ లైఫ్‌లో సెలబ్రిటీలను చూసి ఆరాధించే ప్రేక్షకులు వారు రియల్ లైఫ్‌లో ఎలా ఉంటారో తెలుసుకోవాలని తెగ తహతహలాడుతుంటారు. అందుకేగా బిగ్‌బాస్ షో అనేక భాషల్లో ఫేమస్ అయింది. బిగ్‌బాస్ తరహాలోనే హిందీలో ఇటీవల ద 50 అనే షో కూడా మొదలైంది. ఇప్పుడు తెలుగులో ఒక కపుల్ షో రాబోతోంది. అదే మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్. ది అల్టిమేట్ టెస్ట్ ఆఫ్ లవ్ అనేది క్యాప్షన్.

**10 జంటలు - 70 రోజులు**

ఈ షోలో సెలబ్రిటీ జంటలు మాత్రమే పాల్గొననున్నారు. అందులో పెళ్లయినవాళ్లున్నారు. పెళ్లి చేసుకోకుండా డేటింగ్‌లో ఉన్నవారూ ఉన్నారు. 10 సెలబ్రిటీ జంటలు ఒక అద్భుతమైన విల్లాలో 70 రోజులపాటు ఉండనున్నారు. ఈ జంటల మధ్య ప్రేమ, రొమాన్స్, డ్రామా.. ఇలా అన్ని ఎమోషన్స్ చూపించనున్నారు. షో నిర్వాహకులు పెట్టే ప్రేమ పరీక్షలను వీరు ఎలా దాటుతారు? అన్నది ఆసక్తికరంగా ఉండనుంది.

**ఆ జంటలెవరంటే?**

ప్రస్తుతం సోషల్‌మీడియాలో వినిపిస్తున్న ఊహాగానాల ప్రకారం ఆ 10 జంటలెవరో ఓసారి చూసేద్దాం.. అమర్‌దీప్- తేజు, హరిత- హరీశ్, ప్రియాంక- శివకుమార్, అంజలి - పవన్ సంతోష్, నటరాజ్ మాస్టర్- నీతూ, సోనియా సింగ్- సిద్ధు, జబర్దస్త్ నూకరాజు- ఆసియా, సాండ్రా- మహేశ్‌బాబు, వాసంతి - పవన్ కల్యాణ్, శుభశ్రీ రాయగురు- అజయ్.

**అప్పుడే ప్రారంభం?**

వీరిలో అమర్‌దీప్, హరీశ్ (మాస్క్ మ్యాన్), ప్రియాంక జైన్, నటరాజ్ మాస్టర్, వాసంతి కృష్ణన్, శుభశ్రీ.. వీళ్లందరూ బిగ్‌బాస్ ద్వారా బుల్లితెర ఆడియన్స్‌కు దగ్గరైనవారే! మార్చి 2వ వారంలో ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్‌లో ఈ షో మొదలు కానున్నట్లు తెలుస్తోంది. ఓటీటీలో వచ్చిన బిగ్‌బాస్ అగ్నిపరీక్ష బాగానే హిట్టయింది. మరి మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్ ఎలాంటి స్పందన తెచ్చుకుంటుందో చూడాలి!



# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఓటీటీ రిలీజ్ ఫిక్స్..

మాస్ రాజా నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఓటీటీ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్ న్యూస్ అందింది. థియేటర్లలో విడుదలైన తర్వాత నెల రోజుల్లోనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి రావాల్సి ఉన్న ఈ చిత్రం, అనూహ్యంగా ఆలస్యం కావడంతో ప్రేక్షకుల్లో గందరగోళం నెలకొంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా త్వరలోన్గే జుజు5లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. సినిమా డిజిటల్ రిలీజ్ ఆలస్యం కావడానికి ప్రధాన కారణం ఇతర భాషల డబ్బింగ్ పనులేనని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేయాలని జీ5 ప్లాన్ చేసినట్లు సమాచారం. మల్టీ లాంగ్వేజ్ స్ట్రాటజీతో పాన్-ఇండియా స్థాయిలో ప్రేక్షకులను చేరుకోవాలన్నదే ఈ నిర్ణయానికి కారణంగా తెలుస్తోంది. ఇటీవల చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు ' చిత్రాన్ని ఏడు భాషల్లో విడుదల చేసి మంచి స్పందన పొందిన నేపథ్యంలో, అదే తరహా వ్యూహాన్ని 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలోనూ అమలు చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి కిషోర్ తిరుమల దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటించి ప్రేక్షకులను అలరించారు. థియేటర్లలో మంచి వినోదాన్ని పంచిన ఈ చిత్రం, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. ఐదు భాషల్లో ఒకేసారి విడుదలవుతుండటంతో ఈ సినిమా మరింతమంది ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజ ఫ్యాన్స్‌తో పాటు ఇతర భాషల ప్రేక్షకులు కూడా ఈ ఎంటర్టైనర్‌ను ఆస్వాదించే అవకాశముంది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇప్పుడు ఓటీటీలో ఈ చిత్రాన్ని వీక్షించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొత్తానికి, 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' డిజిటల్ రిలీజ్‌తో మాస్ రాజా అభిమానులకు మరోసారి ఫుల్ ఎంటర్టైన్‌మెంట్ దక్కనుంది. త్వరలో అధికారిక రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నట్లు సమాచారం.



# ఆ హిట్ సినిమా నా బయోపిక్.. ఒకేసారి 26 క్లియర్ చేశా

హీరోగా రెండు సినిమాలు చేసినప్పటికీ ఒక్కటీ సక్సెస్ కాలేదు. అయినా సరే వరస వివాదాలతో వార్తల్లో నిలిచాడు చంద్రహాస్. ఈ నెల ప్రారంభంలో 'బరాబర్ ప్రేమిస్తా' మూవీతో థియేటర్లలోకి వచ్చాడు. ఇదొక సినిమా ఉందని కూడా తెలియనంతగా ఇలా వచ్చి అలా వెళ్లిపోయింది. దీని రిలీజ్ టైంలోనే 'గుంజీ గుంజీ' అనే బూతు పాట పాడి వివాదానికి కారణమయ్యాడు. ఓ జర్నలిస్టుకి వార్నింగ్ ఇచ్చి హాట్ టాపిక్ అయిపోయాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇతడు.. తన గురించి మరిన్ని ఆసక్తికర విషయాల్ని బయటపెట్టాడు. ఇప్పటికీ తాను ఇంకా పూర్తిగా మెచ్యూర్ కాలేదని చెప్పిన చంద్రహాస్.. అప్పట్లో ఏ మాత్రం కోపం వచ్చినా సరే ఎవరనేది చూడకుండా చేయెత్తి కొట్టేసేవాడినని చెప్పుకొచ్చాడు. అలానే ప్రదీప్ రంగనాథన్ తీసిన 'డ్రాగన్' సినిమా తన బయోపిక్ అని అన్నాడు. అందులో చూపించినట్లే.. తాను కూడా నిజజీవితంలో చివరి సెమిస్టర్‌లో ఒకేసారి 26 సబ్జెక్టులు క్లియర్ చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నాడు. అప్పట్లో తన తండ్రి స్పైడర్ మ్యాన్ డ్రస్ కొనిస్తే.. దాన్ని వేసుకుని కింద ఇంటిలో ఉన్న పిల్లలకు చూపిస్తే.. డ్రస్ వేసుకుంటే సరిపోదు. స్పైడర్ మ్యాన్‌లా ఎగరాలి అని చెప్పేసరికి రెండో ఫ్లోర్ నుంచి కిందకు దూకేశానని కూడా చంద్రహాస్ చెప్పుకొచ్చాడు. అవకాశం లభిస్తే దర్శకులతో రాజమౌళి, సందీప్ రెడ్డి వంగాతో పనిచేయాలని అనుకుంటున్నట్లు కూడా చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ ఈ వీడియో బిట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

చంద్రహాస్ విషయానికొస్తే టీవీ నటుడు ప్రభాకర్ కొడుకు. తొలుత 'రామ్‌నగర్ బన్నీ' అనే మూవీ చేశాడు. 2024లో ఇది థియేటర్లలోకి వచ్చింది. ఏ మాత్రం ఆకట్టుకోలేకపోయింది. దీని ప్రమోషన్ల టైంలోనే కాస్త వింతగా ప్రవర్తించడం, మాట్లాడటంతో యాటిట్యూడ్ స్టార్ అని ట్రోల్ చేశారు. ఈ పేరుని తనకు ట్యాగ్‌గా పెట్టేసుకున్న చంద్రహాస్.. తొలి రెండు మూవీస్‌కి అదే ట్యాగ్ వేసుకోవడం విశేషం.

# జాతకం ప్రకారం.. ముందే థియేటర్లలోకి శ్రీ విష్ణు 'విష్ణు విన్యాసం'

కథను నమ్మి సినిమాలు చేస్తూ.. ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని అందించే పనిలో బిజీగా ఉన్న యాక్టర్లలో ముందు వరుసలో ఉంటాడు శ్రీ విష్ణు విలక్షణమైన పాత్రలతో ఇంప్రెస్ చేసే శ్రీ విష్ణు తాజాగా 'విష్ణు విన్యాసం' మూవీ చేస్తున్నాడని తెలిసిందే. క సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్నఈ మూవీ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఒంగోలు నేపథ్యంలో ఉండబోతున్న ఈ చిత్రంలో శ్రీ విష్ణు 'చిన్నూ' అనే పాత్రలో కనిపించనున్నాడు. జాతకాలు, వాస్తుపై విపరీతమైన నమ్మకంతో శ్రీ విష్ణు చేసే పనులు, దాని చుట్టూ తిరిగే ఎలిమెంట్స్ నేపథ్యంలో సాగే టీజర్‌లో శ్రీ విష్ణు యాస, డైలాగ్స్ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని ముందుగా ఫిబ్రవరి 28,2026న థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే ఒక రోజు ముందుగానే సినిమా రాబోతుంది.

జాతకం ప్రకారం... ఈ ఫిబ్రవరి 27 నుంచి థియేటర్లలో నవ్వుల వర్షం కురుస్తుంది. మీ జాతకంలో నాన్ స్టాప్ ఫన్ దోషం మొదలవుతుంది..అంటూ మేకర్స్ నయా రిలీజ్ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ చిత్రానికి రాధన్ సంగీతాన్ని అందిస్తుండగా, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మిస్తున్నారు. శ్రీ విష్ణు నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్' ఫిబ్రవరి 27న రిలీజ్ కావాల్సి ఉండగా.. మార్చి 6కు విడుదల వాయిదా పడ్డది.




Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,